ఈనాడు
నిజామాబాద్

మంగళవారం 15 ఆగస్టు 2017 | 16 పేజీలు




స్వాతంత్ర్యం వచ్చిన డెబ్బయ్యేళ్ల
తర్వాత జాతికి లభించిన
అత్యంత సమర్థుడైన
నాయకుడు... మోదీ

జాతి మొత్తం మోదీ వెంటే నిలవాలి
భరతదేశం జగద్గురువుగ ఎదగాలి



అభివృద్ధికి మారుపేరు మోదీ.... అఖండ భారత అజేయశక్తి మోదీ
దేశభక్తికి ప్రతిరూపం మోదీ... అవినీతిపై ఝలిపించే కొరడా మోదీ
దేశహితమే తప్ప మరో ధ్యాసే లేని నిఖార్సయిన భరతపుత్రుడు.... మోదీ
భారతీయుల మీసం మెలేసిన ఆత్మగౌరవం మోదీ...
ప్రపంచ శిఖరాగ్రంపై ఇండియా ఎగరేసిన జెండా మోదీ

70వ స్వాతంత్ర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు



**మోదీని బలపరచడం అంటే...
దేశభక్తిని నిరూపించుకోవడమే**



అర్వింద్ ధర్మపురి

సమైక్య భారత స్ఫూర్తి ప్రదాత

ఆధునిక భారత భవిష్యత్ నిర్మాత

ద్విచక్ర వాహన చోరుల అరెస్టు

8 నెలల్లో 24 వాహనాలు అపహరణ

స్వాధీనం చేసుకున్న పోలీసులు

నిజామాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 24 ద్విచక్ర వాహనాలు చోరీ చేశారు. అది కూడా గడిచిన ఎనిమిది నెలల కాలంలోనే. నిజామాబాద్ జిల్లా కేంద్రంగానే 15 ద్విచక్ర వాహనాలు అపహరించుకెళ్లారు ఇద్దరు నిందితులు. నిజామాబాద్ ఒకటో ఠాణా పోలీసులు సోమవారం ఇద్దరు దొంగలను అరెస్టు చేయటంతో పాటు 24 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో నిజామాబాద్ ఏసీపీ ఆనంద్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.. మహారాష్ట్రలోని ధర్మాబాద్ కొండల్‌వాడికి



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ, చిత్రంలో పట్టుబడిన దొంగలు

చెందిన పున్నెబోయినోడ వికాస్, నిర్మల్ జిల్లా తానూర్‌కు చెందిన ఫహీం ఖాన్ అనే ఇద్దరు ఓ ముఠాగా ఏర్పడ్డారు. 2016 నుంచి ద్విచక్ర వాహనాలు చోరీ చేయటం ప్రారంభించారు. తొలుత నిజామాబాద్ ఒకటో ఠాణా పరిధిలో 2016 నవంబరు-డిసెంబరులో ఓ ద్విచక్ర వాహనాన్ని చోరీ చేశారు. అనంతరం అదే పంథాలో వరుస చోరీలకు పాల్పడ్డారు. మొత్తం ఒకటో ఠాణా పరిధిలోనే 12 ద్విచక్ర వాహనాలు చోరీ చేశారు. ఆ తర్వాత మూడో ఠాణా పరిధిలో రెండు, నాలుగో ఠాణా పరిధిలో ఒకటి, ఆర్మూర్ ఠాణా పరిధిలో మరో రెండు వాహనాలు చోరీ చేశారు. నిర్మల్ జిల్లా బాసర ఠాణా పరిధిలోను 9 వాహనాలు అపహరించారు. ఈ వాహనాలన్నింటిని ఓ చోట ఉంచి ఇతర ప్రాంతాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. వీటిలో కొన్ని వాహనాలకు నంబరు ప్లేట్లు తీసేశారు. మరికొన్నింటికి మహారాష్ట్ర నంబరు ప్లేట్లుగా మార్చారు. ఇటీవల ఒకటో ఠాణా పరిధిలో ఓ ద్విచక్ర వాహనం చోరీ అవ్వగా సీసీ కెమెరాలో దృశ్యాలు రికార్డయ్యాయి. వాటి ఆధారంగా దర్యాప్తు సాగించిన పోలీసులకు మరిన్ని ఆధారాలు లభించటంతో లోతుగా దర్యాప్తు చేపట్టారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. విచారణలో భాగంగా తాము 24 వాహనాలు చోరీ చేసినట్లు ఏ-1 వికాస్ ఒప్పుకున్నాడు. చోరీకి పాల్పడిన వాహనాల విలువ రూ. 9.60 లక్షల వరకు ఉంటుందని ఏసీపీ ఆనంద్ కుమార్ వెల్లడించారు. ఈ కేసులో సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా పని చేశాయని తెలిపారు. దర్యాప్తులో ఎంతో కృషి చేసిన ఒకటో ఠాణా ఎస్‌హెచ్‌వో నాగం రవీందర్, ఎస్సై రాఘవేందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సీసీఎస్ సిబ్బంది కూడా ఎంతో కృషి చేశారన్నారు. వీరందిరికి కూడా ప్రత్యేక రివార్డు అందించటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నగర సీఐ సుభాష్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

మూడు ప్రాంతాల్లో చినుకులు

నిజామాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాంతటా ఆకాశం మేఘావృతమైంది. అదివారం రాత్రి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. కోటగిరిలో 9.2 మిల్లీమీటర్లు, పాత నిజామాబాద్ మండలంలో 8.4 మిల్లీమీటర్లు, ఎడపల్లిలో 5.1 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. సగానికి పైగా మండలాల్లో చిరుజల్లులే పలకరించాయి. జిల్లా సగటున కేవలం 2.3 మిల్లీమీటర్ల వర్షపాతమే నమోదైంది. మరో రెండు రోజుల్లో భారీ వర్షాలున్నట్లు వాతావరణ శాఖ చేసిన ప్రకటన రైతుల్లో ఆశలు నింపుతోంది. ఇప్పటికీ జిల్లాలోని 24 మండలాల్లో లోటు వర్షం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.



అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ఎడపల్లి : మండలంలోని పోచారం గ్రామ శివారులో సోమవారం సాయంత్రం పంట కాలువలో పడి అనుమానాస్పదంగా వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. సుమారు 45 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి రహదారి పక్కన ఉన్న కల్వర్టు దగ్గర నీటిలో పడి మృతదేహం కనిపించింది. అటుగా వచ్చిన రైతులు మృతదేహం సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. మృతుని బంధువులు, కుటుంబసభ్యులు ఎవరైనా ఠాణాలో సంప్రదించాల సూచించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ నర్సయ్య తెలిపారు.



ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏసియన్)

స్క్రీన్1: జయ జానకి నాయక 10.40, 4.30, 7.20, నేనే రాజు నేనే మంత్రి 1.30, 10.30(రాత్రి)

స్క్రీన్2: జయ జానకి నాయక 1.35, ఫిదా 4.30, 10.25(రాత్రి), నేనే రాజు నేనే మంత్రి 10.40, 7.25

స్క్రీన్3: లై 10.45, 1.25, 4.20, 7.20, 10.20(రాత్రి)

నటరాజ్ (ఏసియన్ ముక్తా) – నేనే రాజు నేనే మంత్రి
11:15, 2:15 6:15, 9:15

విజయ్ – ఫిదా
11:15, 2:15 6:15, 9:15

లలితామహల్ – జయ జానకి నాయక
11:15, 2:15, 6:15, 9:15

అశోక్ – లై
11:15, 2:15, 6:15, 9:15

దేవి - గౌతమ్‌నంద
11:15: 2:15, 6:15, 9:15

శ్రీదేవి – నక్షత్రం
11:15, 2:15, 6:15, 9:15

తిరుమల – టాయిలెట్-ఏక్ ప్రేమ్‌కథ(హిందీ)
11:15, 2:15, 6:15, 9:15

న్యూస్‌టుడే, నిజామాబాద్ సాంస్కృతికం

భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ జిల్లా అధ్యక్షుడు ఎండీ జమీలుల్లా

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని, ఎన్నికల సమయంలో పండితుల పోస్టులు పండితులకే అన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ జిల్లా అధ్యక్షుడు ఎండీ జమీలుల్లా డిమాండు చేశారు. సోమవారం నగరంలో కోటగల్లీలో గల మార్కండేయ మందిరంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండితుల పదోన్నతులపై ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విడుదలైన 17, 18 జీవోలను ఇప్పటి వరకు అమలుపర్చలేదని, ఈ జీవోలపై ఉన్న స్టే ఎత్తివేసే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అంటూ సుప్రీంకోర్టు 2008లో ఇచ్చిన ఉత్తర్వులను తుంగలో తొక్కి గ్రేడ్ 2 పండితులకు డిప్యుటేషన్లు వేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు ఉపాధ్యక్షుడు గరిట్యాల ప్రసాద్, జిల్లా కార్యదర్శి ప్రవీణ్, కైలాస్, సతీశ్‌వ్యాస్, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎండీ జమీలుల్లా

పది మందిపై కేసు నమోదు, రిమాండు

నీలా (రెంజల్), న్యూస్‌టుడే: రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో ఈ నెల 12 నరాత్రి ఇరువర్గాల మధ్య చెలరేగిన ఘర్షణ కత్తిపోట్లకు దారితీయగా అందుకు బాధ్యులైన ఇరువర్గాలకు చెందిన పది మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారిని సోమవారం కోర్టులో హాజరు పరచినట్లు పేర్కొన్నారు. ఘర్షణకు కారణమైన మరి కొందరిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

కొనసాగుతున్న పికెట్

ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని గ్రామంలో పోలీస్ పికెటింగ్‌ను కొనసాగిస్తున్నారు. ప్రత్యేక సాయుధ పోలీసులు గ్రామంలోని పలు కూడళ్ల వద్ద పికెట్ ఏర్పాటు చేశారు. ఇన్‌ఛార్జి ఏసీపీ మోహన్ ఎప్పటికప్పుడు గ్రామంలోని శాంతి, భద్రతలపై స్థానిక ఠాణాకు చేరుకొని సమీక్షిస్తున్నారు. మరో ఒకటి, రెండురోజుల్లో ఠాణాకు పూర్తిస్థాయి ఎస్సైతో పాటు గ్రామీణ సీఐని నియమించేందుకు పోలీస్ ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. వినాయకచవితి ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో పూర్తిస్థాయి అధికారుల ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఉత్సవాల్లో భాగంగా నీలాపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

15 నుంచి 22 వరకు భగవాన్ కథా జ్ఞాన యజ్ఞం

నాందేడ్, న్యూస్‌టుడే: కొత్త నాందేడ్ సిడ్కోలోని శివలింగా మందిరంలో ఈ నెల 15 నుంచి 22 వరకు శ్రీ మద్భాగవతా కథా జ్ఞాన యజ్ఞం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రతినిధులు తెలిపారు. ప్రతి రోజు ఉదయం నుంచి వివిధ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు భగవతాచార్య రుషికేష్ విష్ణు పురికర్ భాగవత్ కథా పారాయణం వారం రోజుల పాటు జరుగుతుందన్నారు. 22న మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం వరకు మహా ప్రసాదం అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.



చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న శివసేన నాయకులు, కార్యకర్తలు

గోదావరి ప్రక్షాళన

నాందేడ్ : శివసేన పట్టణ ఉపాధక్షుడు, ప్రాదేశిక యువ అధ్యక్షుడు పప్పు జాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం గోదావరి నదిలోని చెత్తా చెదారం, వ్యర్థాలను తొలగించారు. గోదావరి నదిలోని గోవర్ధన్ ఘాట్, నగీనాఘాట్, బందాఘాట్ తదితర గోదావరి పరివాహక ప్రాంతాల్లో చెత్తను తొలగించి శుద్ధి చేశారు. కార్యక్రమంలో కైకాడి సమాజానికి చెందిన మరాఠ్వాడ అధ్యక్షుడు బీఆర్ మానే, గణేశ్ జాదవ్, ఈశ్వర్ మానే తదితరులు పాల్గొన్నారు.



శివాలయంలో ప్రత్యేక పూజలు

నాందేడ్ : శ్రావణ సోమవారం సందర్భంగా వివిధ శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అతిపురాతనమైన కాళేశ్వర్ మందిర్, చైతన్య నగర్‌లోని శివమందిర్ వద్ద భక్తులు దర్శనానికి పోటెత్తారు. సోమవారం ఉదయం నుంచే ఆలయంల్లో భక్తులు బారులు తీరారు. ఉపవాసం ఉన్న భక్తులకు యువమోర్చా అధ్యక్షుడు దిలీప్ సింగ్ సోడి తరపున ఉప వాస ఫలహారం అందజేశారు.

ముస్లిం సోదరుల శాంతి ప్రదర్శన

నాందేడ్ : దేశంలోని అన్ని మతాలకు చెందిన వారు సోదర భావంతో మెలగాలని ధర్మం పేరు మీద జరుగుతున్న దాడులను ఆపాలని జమీయత్ ఉల్మ్ ఏ హింద్ సంఘం నాయకులు, కార్యకర్తలు సోమవారం ఉదయం నగరంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ముస్లిం సోదరులు తరలివచ్చి శాంతి ప్రదర్శనలో పాల్గొన్నారు. నగరంలో మహ్మద్ అలీ రోడ్ నుంచి బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు అమన్ యాత్ర నిర్వహించారు. హిందూ, ముస్లింలు ఒక్కటేనని ఏక్తా సందేశంతో ఫ్లెక్సీలు ప్రదర్శించారు.

భాజపాలోకి పలువురి చేరిక

నాందేడ్ : తరోడ, చైతన్య నగర్, రాజ్‌కార్నర్ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్, ఎన్సీపీ నాయకులు, కార్యకర్తలు పలువురు భాజపాలో చేరారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాజపా పట్టణాధ్యక్షుడు శాంతూక్ రావు హంబార్డే సమక్షంలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. భాజపాలో చేరిన ప్రముఖుల్లో శైలేష్, దేవేంద్ర డోయిపోడే, గజానన్, బాలాజీ, నిఖిల్ పోత్‌దార్, బాలాజీ తెలంగ్‌తోపాటు కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా అధ్యక్షుడు దిలీప్ సింగ్ సోడి, ప్రవీన్ సాలే, ఉపాధ్యక్షుడు సీతల్ ఖండేల్ తదితరులు పాల్గొన్నారు.



భాజపాలో చేరిన నాయకులు, కార్యకర్తలు

ఈనాడు
నిజామాబాద్
మంగళవారం 15 ఆగస్టు 2017 16 పేజీలు

ఈనాడు, నిజామాబాద్



మాట తప్పం.. పంట ఎండనివ్వం

- సింగూరు జలాల విడుదలపై స్పందించిన మంత్రి
- త్వరగా విడుదల చేయాలంటున్న ఆయకట్టు రైతులు

(మిగతా 5లో)



సింగూరు నీటి విడుదలపై సీఎం కేసీఆర్‌తో మాట్లాడుతున్నాం.. పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తే కచ్చితంగా నీటిని విడుదల చేసి ఆదుకుంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. నేను రైతు బిడ్డను, రైతుల కష్టాలు తెలుసు. ఒకరితో చెప్పించుకోవాల్సిన అవసరం లేదు. ..నస్రుల్లాబాద్ మండలంలో ఏర్పాటు చేసిన సభలో సోమవారం మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి.

?

1990లో జారీ చేసిన జీవో నంబరు 93 ప్రకారం సింగూరు జలాశయంలో నీరు ఉంటే నిజాంసాగర్‌లోకి విడుదల చేయాలి. 1993 నుంచి కచ్చితంగా విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సింగూరులో 17.73 టీఎంసీల నీరు ఉంది. నిబంధనల ప్రకారం 7.6 టీఎంసీల నీటిని విడుదల చేయాల్సి ఉన్నా రెండు నెలలుగా ప్రభుత్వం నుంచి స్పందన లేదు.



ఈ సారి ముందుగానే ఆయకట్టు కింద సాగు ప్రారంభించారు. ఈ సమయానికి నిజాంసాగర్‌లో 1.38 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం సింగూరు నుంచి కనీసం ఐదు టీఎంసీల నీటిని విడుదల చేస్తే పంట చేతికి వస్తుంది. ఎలాగైనా జలాలను విడుదల చేస్తారనే నమ్మకంతో నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలో 1.75 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ప్రస్తుతం నీటిని విడుదల చేస్తేనే ఆయకట్టుకు జీవం పోసినట్లు అవుతుందని రైతులు అంటున్నారు.

పంద్రాగస్టు సంబురం

ముఖ్య అతిథిగా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

పంద్రాగస్టు సంబురాలకు జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానం ముస్తాబయింది. రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి ఇక్కడ వేడుకలు ప్రారంభం అవుతాయి. ముఖ్య అతిథిగా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరుకానున్నారు.

- న్యూస్‌టుడే, నిజామాబాద్ సిటీ



జాతీయ పతాకావిష్కరణ	పోలీసుల గౌరవ వందనం	ప్రగతి ప్రసంగం	శకటాల ప్రదర్శన	సాంస్కృతిక ప్రదర్శనలు	పురస్కారాల ప్రదానం



పల్లెవాకిట ప్రగతి స్వరాజ్యం (మధ్య పత్రంలో)



పిల్లల వార్డులో సిలిండర్లే దిక్కు

⊷ ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ బీఆర్డీ ఆస్పత్రిలో ఆక్సిజన్ అందక అభం శుభం తెలియని చిన్నారుల జీవితాలు అర్ధంతరంగా ముగిశాయి. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. 50 మంది వరకు చిన్నారులు మృత్యువాత పడ్డారు. విషయంపై ఆరాతీస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.

- మరి జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితిని పరిశీలిస్తే ఇక్కడి డొల్లతనం వెలుగులోకి వచ్చింది.

⊷ నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ వైద్యకళాశాల అనుబంధ ఆస్పత్రిలో సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఉన్నా నిరుపయోగంగా మారింది. ఇక బోధన్, కామారెడ్డి, ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇప్పటి వరకు ఈ విధానం అమల్లో లేదు.

- ◆ జిల్లా ఆస్పత్రిలో సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థకు అస్వస్థత
- ◆ పిల్లలు, తల్లుల వార్డుల్లో పనిచేయని దుస్థితి



అత్యవసర విభాగంలో సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ పనిచేయకపోవడంతో ప్రత్యామ్నాయంగా ఏర్పాటు (తలపక్కన పెట్టిన ఆక్సిజన్ మాస్క్)

జట్టు కట్టి.. ఉట్టి కొట్టి

బుడి.. బుడి అడుగులతో చిన్నారి కృష్ణులు సందడి చేశారు.. జిల్లా వ్యాప్తంగా సోమవారం శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలు వైభవంగా కొనసాగాయి. పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

మరిన్ని చిత్రాలు 14లో..



ఊపిరి బిగపట్టాల్సిందే

న్యూస్‌టుడే, నిజామాబాద్ వైద్యవిభాగం



తల్లుల వార్డులో పరిస్థితి ఇది

నిజామాబాద్ జిల్లా ఆస్పత్రిలో సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ అందుబాటులో ఉన్నా ఎప్పుడు పనిచేస్తుందో.. ఎప్పుడు పనిచేయదో తెలియని దుస్థితి నెలకొంది. లక్షల రూపాయలు వెచ్చించి ఏడంతస్తుల్లో ఏర్పాటు చేసిన పైప్‌లైన్లు లీకేజీలతో నిరుపయోగంగా ఉన్నాయి.

రూ.90 లక్షలు ఖర్చు చేశారు

⊷ వైద్యకళాశాల అనుబంధ ఆస్పత్రి కొత్తగా నిర్మించిన సమయంలో ఎంసీఐ నిబంధనల ప్రకారం ఏడంతస్తుల్లో అన్ని అత్యవసర వార్డులకు ఆక్సిజన్ అందేలా ఏర్పాట్లు చేశారు.

⊷ రూ.90 లక్షలు ఖర్చు చేసి సెంట్రల్ పైపులైను, (మిగతా 5లో)

బోధన్

తాత్కాలిక కనెక్షన్‌కు డీడీ చెల్లించాలి

రెంజల్ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలపాల వద్ద తాత్కాలిక విద్యుత్తు సదుపాయం కోసం డీడీ చెల్లించి కనెక్షన్ పొందాలని ట్రాన్స్‌కో ఏఈ బాలచందర్ సోమవారం తెలిపారు. కిలోవాటు విద్యుత్తు వినియోగానికి రూ.1406, 1.5కిలోవాటుకు రూ.2085, రెండు కిలోవాటుకురూ.2,745 చొప్పున అవసరాలకు అనుగుణంగా డీడీ చెల్లించి అనుమతి పొందాలన్నారు. అనుమతి లేకుండా విద్యుత్తు వినియోగిస్తే మండలి నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు

పాదయాత్రగా ఆలయానికి తరలిన భక్తులు

హున్సా, మందర్న (బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: బోధన్‌లోని చక్రేశ్వర ఆలయానికి సోమవారం హున్సా, ఖాజాపూర్, మందర్న, సాలూర, సాలంపాడ్ గ్రామాల నుంచి భక్తులు పాదయాత్రగా తరలివెళ్లారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని భక్తులు బృందాలుగా ఏర్పడి దారి పొడువునా భజనలు చేసుకుంటూ 15కి.మి.మేర పాదయాత్ర చేశారు. అనంతరం ఆలయాన్ని సందర్శించి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ ఎల్లయ్య తదితరులు

ఉప కేంద్రాలకు తాళాలు

పల్లె ప్రజలకు అందని వైద్యం

ఎడపల్లి, న్యూస్‌టుడే: పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాలు ఎప్పుడూ తాళాలు వేసి దర్శనం ఇస్తున్నాయి. గ్రామాల్లో పని చేసే వైద్య సిబ్బంది తమకు పట్టనట్లు వ్యవహరించి తరచూ విమర్శల పాలవుతున్నారు. మండలంలో 14 గ్రామాలతోపాటు రెండు అనుబంధ గ్రామాల ప్రజల కోసం 9 ఆరోగ్య ఉపకేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి ఏఎన్ఎం, రెండో ఏఎన్ఎంతో పాటుగా ఆశా కార్యకర్తలను ఏర్పాటు చేశారు. గ్రామల్లో పర్యటించి పేదలకు వైద్య సహాయం అందించాలి. రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉప కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి. ఉప కేంద్రాలకు వచ్చే రోగులకు ముందుగా ప్రాథమిక చికిత్సలు చేయాలి. పరిస్థితి మేరకు మండల పీహెచ్‌సీకి, లేకపోతే ఏరియా ఆస్పత్రికి పంపించాలి. రోగులతోపాటు గర్భిణులు, బాలింతలకు వైద్య సేవలతో పాటు తగు సూచనలు, సలహాలు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్రామాల్లో మురుగు నిల్వ ఉండకుండా చూడాలి. మురుగు కాల్వల్లో లార్వ(తోక పురుగు) నివారణ, మలేరియా, డెంగ్యూ, అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలి. వీటితో పాటు వైద్య సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉండాలి. కానీ ఇవేవీ పాటించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.



ఏఆర్పీ క్యాంపులో ఆరోగ్య ఉప కేంద్రానికి వేసిన తాళం

అపరిశుభ్రతకు నిలయాలు

ఏఆర్పీ క్యాంపు, జైతాపూర్, ఎడపల్లి, కుర్నాపల్లి, జానకంపేట ఉప కేంద్రాల్లో గడ్డి పెరిగి అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయి. ప్రస్తుతం వర్షాకాలంలో దోమలు, ఈగలు వ్యాపిస్తున్నాయి. ప్రజలను అప్రమత్తం చేయాల్సిన వైద్య సిబ్బంది చుట్టపు చూపుగా గ్రామాల్లో విధులు నిర్వహించి వెళ్తున్నారు. జానకంపేట, అంబం, ధర్మారం గ్రామాల్లో ప్రజలు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఎడపల్లి పీహెచ్‌సీలో విధులకు రాకున్నా అక్రమార్కులకు ఉన్నతాధికారులు అండగా ఉంటున్నారు. సంఘ బాధ్యునిగా పని చేసిన అనుభవ ఉండడంతో ఆయనను పట్టించుకున్నవారేలేరు. గత నెలలో సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎడపల్లి పీహెచ్‌సీని రెండు గంటల పాటు క్షుణ్ణంగా తనిఖీ చేసి గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కానీ సిబ్బందికి అవేమీ పట్టినట్లు లేదు.



రాణాకలాన్ ఆరోగ్య ఉప కేంద్రానికి ...



అందుబాటులో ఉండాలని వైద్యురాలికి చెబుతున్న సబ్‌కలెక్టర్ సిక్తా పట్నాయక్ (దాచిన చిత్రం)

అందుబాటులో ఉండాలని చెప్పా

డాక్టర్ వెంకట్, డీఎంహెచ్‌వో నిజామాబాద్

వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆదేశాలు ఇచ్చా. ప్రజలకు సేవలు అందించాలని సూచించాం. సమయ పాలన పాటించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించేవారి పై కఠిన చర్యలు ఉంటాయి. ఉప కేంద్రాలకు నిధులు కూడా ఇచ్చాం. వీటితో పరిశుభ్రం చేయించాలి.

పనులు నాణ్యతగా ఉండాలి

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా పదికాలాలపాటు మన్నికగా ఉండాలని మున్సిపల్ ఛైర్మన్ ఎల్లయ్య సూచించారు. సోమవారం పట్టణంలోని 8, 22, 24, 28, 30 వార్డుల్లో వివిధ రూ. 20లక్షల నిధులతో చేపడుతున్న పనులకు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనులు సౌకర్యవంతంగా ఉండటానికేనన్న విషయాన్ని గుత్తేదారులు గుర్తించాలన్నారు. ఆయన వెంట కమిషనర్ స్వామినాయక్, డీఈ శివానందం, ఏఈలు శ్రీనివాస్, రఘు, శివ, కౌన్సిలర్లు ధర్మపురి, భరత్ యాదవ్, నాయకులు లింగారెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అభినందనలు

కందకుర్తి (రెంజల్), న్యూస్‌టుడే: మండలంలోని ఎంపీ కవిత దత్తత గ్రామమైన కందకుర్తిలో జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతం చేసిన కార్యకర్తలకు మండల జాగృతి నాయకులు అఖిల్‌బేగ్, ఎకార్‌పాషా సోమవారం ప్రకటనలో అభినందనలు తెలిపారు. శిబిరంలో 2,670 మంది వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు. శిబిరానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, జాగృతి నాయకులకు మండల జాగృతి తరపున కృతజ్ఞతలు తెలిపారు.

నవీపేట సమాచారం

నవీపేట గ్రామీణం: మండలంలో ఆదివారం రాత్రి 52.9 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందని వ్యవసాయధికారి శ్రీనివాస్ తెలిపారు. ఎండిపోయే దశలో ఉన్న వరి పంటకు కొంత ఉపశమనం లభించిందని పేర్కొన్నారు.

నందిగామ (నవీపేట గ్రామీణం): మండలంలోని పలు గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం ఉదయం జెండా పండగకు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను సిద్ధం చేశారు.

మిట్టాపూర్ (నవీపేట గ్రామాణం): కోస్లి పంచాయతీ పరిధిలో వీధిలైట్లు సక్రమంగా వెలగక రాత్రి ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు తెలిపారు. వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

నడిచే దారేది?

బోధన్ పట్టణం: చిత్రంలో కనిపిస్తున్న రహదారి బోధన్ రాకాసిపేట్ విజయమేరి పాఠశాల పక్క వీధిలోనిది. వర్షం పడితే చాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. చెరువును తలపించే రోడ్డుపై బురద, నీరు నిలిచి నడవడానికి చోటు లేకుండా తయారైంది. గుంతలు పూడ్చడానికి పోసిన మట్టి కుప్పలుగా వదిలేసిన బల్దియా అధికారులు స్థానికుల సమస్యను తీవ్రంగా గుర్తించండంలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.



పాఠశాల పక్క వీధిలో రహదారి దుస్థితి

ఆస్పత్రులకు చేరిన ఎంఆర్ టీకా

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 17న ప్రారంభించనున్న మీజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరుకుంటున్నాయి. బోధన్ ఏరియా ఆస్పత్రి, పట్టణ ఆరోగ్య కేంద్రాలకు అధికారులు సోమవారం టీకాను సరఫరా చేశారు. పట్టణంలో సుమారు 40వేల మంది చిన్నారులకు ఇచ్చేందుకు టీకా మందును నిల్వ చేస్తున్నారు. సుమారు నెల రోజులపాటు నిర్వహించనున్న కార్యక్రమాలో 9 నెలల నుంచి 15 ఏళ్ల వయసు ఉన్న వారికి టీకా వేయనున్నారు. అత్యంత భద్రత ప్రమాణాల మధ్య నిల్వ చేయడానికి అవసరమైన కిట్లను సైతం పంపిణీ చేశారు.

నాయీ బ్రాహ్మణ మండల కార్యవర్గం ఎన్నిక

బోధన్ గ్రామీణం, న్యూస్‌టుడే: బోధన్ మండలం నాయీబ్రాహ్మణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రాజమల్లు, రమేష్ సోమవారం ప్రకటనలో తెలిపారు. మండలాధ్యక్షుడిగా రమేష్ బాబు, గౌరవ అధ్యక్షుడిగా ఎల్.రమేష్, ఉపాధ్యక్షులుగా గురునాథం, వీరేశం, సాయిలు, ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి నాగశంకర్, సంయుక్త కార్యదర్శులుగా ఏ.సాయిలు, ఎం.సాయిలు, హన్మాండ్లు, ముఖ్య సలహాదారులుగా ప్రభాకర్, అట్నం సాయిలు, ఎస్.సాయిలు, సంగెం. సాయిలు ఎన్నికకాగా వారికి నియామక పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు.

కలెక్టర్ సేవలు అందరికీ ఆదర్శం

బోధన్, న్యూస్‌టుడే: జిల్లా పాలనాధికారిణిగా యోగితా రాణా అందిస్తున్న సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అపూర్వ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు అశోక్‌రోడే అన్నారు. సోమవారం చావిడి వద్ద కలెక్టర్ చిత్రపటానికి పంచామృతంతో అభిషేకం చేసి ఆయన మాట్లాడారు. అనాథ పిల్లలను చేరదీసి మానవతాసదన్‌లో తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరినీ కదిలించిందన్నారు. ఉత్తమ సామాజిక సేవ అవార్డుకు (ఎక్స్‌లెన్స్) ఆమె అన్ని విధాలా అర్హురాలన్నారు. గతంలో ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, హరితహారం పథకాలను ఆమె ప్రథమ స్థానంలో నిలబెట్టి జిల్లాకు గుర్తింపు తెచ్చారన్నారు. ఇప్పుడు సామాజిక సేవ అవార్డు పొందడం గర్వంగా ఉందన్నారు. అవార్డులు గుర్తింపునిస్తాయన్నారు. స్ఫూర్తి కలిగిస్తాయన్నారు. ఆయన వెంట సామాజిక కార్యకర్త సనాపటేల్, వీరయ్య, మనోజ్ తదితరులు ఉన్నారు.



కలెక్టర్ యోగితారాణా చిత్రపటానికి పంచామృతాభిషేకం చేస్తున్న నాయకులు

విద్యుత్తు సరఫరాపై ధర్నా



ఆందోళన చేస్తున్న బోర్గాం గ్రామస్థులు

బోర్గాం (రెంజల్), న్యూస్‌టుడే: రెంజల్ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో కరెంట్ సరఫరా సక్రమంగా లేదని సిబ్బంది పనితీరును నిరసిస్తూ సోమవారం ఉపకేంద్రం వద్ద బోర్గాం గ్రామస్థులు ధర్నా నిర్వహించారు. నిత్యం రాత్రివేళ చిన్నపాటి గాలివీచినా, వర్షం చినుకులు పడినా సాంకేతిక లోపం తలెత్తి విద్యుత్తు సరాఫరా నిలిచిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో అంధకారం నెలకొంటుందన్నారు. తాగునీటికి, బోరుబావులు నడవక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. సమస్యను ఏఈ, లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్‌కు విన్నవించినా స్పందించకపోవడంతో ధర్నా చేయవలసి వచ్చిందన్నారు. సర్పంచి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో గ్రామ పెద్దలు హన్మంత్‌రెడ్డి, నాగన్న, నారాయణరెడ్డి, ఐలన్న, గంగాధర్, ఖలీద్‌పాషా తదితరులు

నేటి నుంచి యోగా శిక్షణ తరగతులు

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలకేంద్రంలోని మార్కండేయ మందిరంలో మంగళవారం నుంచి పది రోజుల పాటు యోగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మల్లేష్, చంద్రమోహన్ తెలిపారు. రోజూ సాయంత్రం 6 గంటలకు యోగా శిక్షకుడు నాగరాజ్‌గురూజీ ఆధ్వర్యంలో ఉచితంగా యోగా కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బోధన్

రోడ్ల అభివృద్ధికి రూ.25లక్షలు

రుద్రూర్, న్యూస్‌టుడే: పంచాయతీ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి ఎన్ఆర్‌వీజీఎస్‌లో రూ.25లక్షల నిధులు మంజూరు చేశారని సర్పంచి ఇందూరు చంద్రశేఖర్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను సోమవారం ఆయన పరిశీలించారు. నాణ్యతగా రోడ్లను నిర్మించాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు.

జయ జనార్దనా.. కృష్ణా రాధికాపతే



నవీపేటలో..

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని గంజ్‌రోడ్ శ్రీ రాధాకృష్ణ మందిరంలో సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయ కమిటీ అధ్యక్షుడు సుభాష్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమంతోపాటు పల్లకీ సేవ నిర్వహించారు.



బోధన్ రాధాకృష్ణ మందిర్‌లో

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: శ్రావణ సోమవారం సందర్భంగా బోధన్‌లోని శ్రీచక్రేశ్వరాలయంలో భక్తుల సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేయడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మధ్యాహ్నం వరకు స్వామివారిని పంచామృతంతో అభిషేకించారు. అన్నపూజ అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు సాయినాథ్, ఈవో వేణు, అర్చకుడు గణేశ్ మహరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.



బోధన్ మారుతి మందిర్‌లో

ఎడపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎడపల్లి వాగ్దేవి పాఠశాలలో విద్యార్థులతో నాటికలు వేయించారు. జానకంపేటలో యువకులు ఉట్టి కొట్టారు. ఆలయాల్లో కృష్ణాజన్మాష్టమి వేడుకలను నిర్వహించారు.

సాలూర (బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని సాలూర శివాలయంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తి పాటలు, భజన నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు రాజేశ్వర్, సర్పంచి గంగామణి, లక్ష్మణ్, వీరయ్య, రాజేశ్వర్‌పటేల్, గంగారాం, సాయిలు, మధు, స్వామిగౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.




శ్రీచక్రేశ్వరుడికి పంచామృతంతో అభిషేకం చేస్తున్న భక్తులు



నాళేశ్వర్ (నవీపేట గ్రామీణం), న్యూస్‌టుడే: మండల గ్రామంతోపాటు వివిధ ప్రాంతాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. నవీపేట కృష్ణ మందిరంలో కుర్మ, గొల్ల యాదవ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఉట్టి కొట్టడానికి బాలలు పోటీపడ్డారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం కార్యక్రమం నిర్వహించి అన్నదానం చేపట్టారు. నాళేశ్వర్‌లోని పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఉపాధ్యాయులు బాలల మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి తెడ్డూపోశెట్టి, ఎంపీటీసీ సభ్యుడు సూరిబాబు, కుర్మ, గొల్ల సంఘం ప్రతినిధులు చిన్నయ్య, నర్సింలు యాదవ్, వినాయక యూత్ ప్రతినిధులు అశోక్, అరవింద్, రాము, మహిపాల్, బార్గవ్ పాల్గొన్నారు.

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: బోధన్ శ్రీచక్రేశ్వరాలయంలో సోమవారం సాయంత్రం గోమాతకు పూజలు చేశారు. కృష్ణాష్టమి సందర్భంగా గోవుకు పూజలు చేసి హారతినిచ్చారు. ముక్కోటి దేవతలు కొలువుండే గోమాత విశిష్టతను పిల్లలకు తెలియజేయాలని అర్చకులు సూచించారు. అనంతరం ఆలయంలో ఉట్టికి పూజలు చేశారు. ఉత్సవంలో ఆలయ ఈవో వేణు, అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు సాయినాథ్, రవికిరణ్ పాల్గొన్నారు.



సాలూర శివాలయంలో భజనలు చేస్తున్న భక్తులు

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: బోధన్ పట్టణంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు సోమవారం సాయంత్రం ఉత్సాహంగా సాగాయి. ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువకులు, చిన్నారులు పోటీపడ్డారు. శ్రీ రాధాకృష్ణ మందిర్ ఆవరణలో భజరంగ్‌దళ్, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు అలరించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల్లో శాస్త్రీయ నృత్యాలతో చిన్నారులు అలరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సుభాష్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



నవీపేటలో కృష్ణమందిరంలో పూజలు చేస్తున్న భక్తులు

స్పందించే హృదయాలు..

● స్ఫూర్తిప్రదాతలు.. ● కుటుంబీకుల జ్ఞాపకార్థంగా సేవలు

సంగం (బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రార్థించే పెదాల కన్న సాయం చేసే చేతులే మిన్నా.. అనే దానిని ఒంట బట్టించుకుని తమకు తోచిన విధంగా విద్యార్థులకు సహాయం చేస్తూ ఏటా సేవలందిస్తున్నారు. బోధన్ మండలం సంగం, భవానిపేట్‌కు చెందిన పలువురు దాతలు.. రూ.100 దానం చేయాలంటే ఆలోచించే ఈ రోజుల్లో ఉన్నంతలో తమకు తోచిన మేర తమ తల్లిదండ్రులు, కుటుంబీకుల జ్ఞాపకార్థంగా విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. విద్యార్థులకు ప్రతి ఏటా ఆగస్టు 15న ప్రోత్సాహకాన్ని అందిస్తున్నారు. మండలంలోని సంగం జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో ఆరోతరగతి నుంచి పదో తరగతి వరకు తరగతికి ఇద్దరు చొప్పున విద్యార్థులను ఎంపిక చేసి నగదు రూపంలో ప్రోత్సాహకాన్ని ప్రతి సంవత్సరం స్వాంతంత్ర్య దినోత్సవం రోజున వారికి అందిస్తున్నారు.



సంగం జడ్పీ ఉన్నత పాఠశాల

ప్రతి ఏటా ఆర్థిక సహాయం

- శివన్నారాయణ, భవానిపేట్



తండ్రి వెంకటకిష్టయ్య జ్ఞాపకార్థంగా సంగం జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో పదోతరగతిలో ప్రతిభ కనబర్చిన ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తాను. ప్రతి ఏటా ఆగస్టు 15న పాఠశాలలో నిర్వహించే కార్యక్రమంలో పదోతరగతిలో ఎక్కువ మార్కులు పొందిన ఇద్దరు విద్యార్థులకు రూ.1,800చొప్పున అందిస్తాను. గత పదేళ్లుగా ఈ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నాను. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తా.

సోదరుని జ్ఞాపకార్థంగా..

- హన్మంత్‌రెడ్డి, సంగం



చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తనవంతు సహాయం చేస్తాను. సోదరుడు శ్రీనివాస్‌రెడ్డి పదోతరగతి చదువుతుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అందకే పదోలో ప్రతిభ చూపిన ఇద్దర్ని ఎంపిక చేసి స్వాతంత్ర్య దినోత్సవం రోజున పాఠశాలలో రూ.1,116 చొప్పున నగదును అందిస్తాను. గత 15 ఏళ్లుగా ఈ సేవాను కొనసాగిస్తున్నాను.

పేదలకు చేయూత

- సాయారెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, సంగం



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎక్కువ మంది పేదకుంటుంబాలకు చెందిన వారే ఉంటారు. గత ఆరేళ్లుగా నా కుమార్తె సవిత జ్ఞాపకార్థంగా విద్యార్థులకు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నాను. పాఠశాలలో మంచి మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఆగస్టు 15న ఉపాధ్యాయులు, గ్రామస్థుల సమక్షంలో ప్రోత్సాహకంగా రూ.1,116 అందిస్తాను.



మాట్లాడుతున్న శంకర్

అఖండ భారత్‌ను పరిరక్షించుకుందాం

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: అఖండ భారత్‌ను పరిరక్షించుకోవడానికి యువత ముందుండాలని వీహెచ్‌పీ నగర కార్యవాహ దేవొళ్ల శంకర్ పిలుపునిచ్చారు. బోధన్ షిరిడి సాయి ఆలయ ప్రాంగణంలో సోమవారం సాయంత్రం వీహెచ్‌పీ ఆవిర్భావ దినోత్సవం, అఖండ భారత్ సంకల్ప దివస్ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధర్మ పరిరక్షణతోపాటు అఖండ భారతాన్ని కాపాడుకోవడంలో యువత ముందు వరుసలో ఉండాలని కోరారు. సమావేశంలో భాజపా నాయకుడు హెచ్.సుభాష్, వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు కోటేశ్వర్‌రావు, నగర అధ్యక్షుడు సురేష్ ఇనానీ, భజరంగ్ దళ్ ప్రతినిధి హరికృష్ణ పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ పార్టీ



సమావేశంలో మాట్లాడుతున్న తాహెర్, పక్కన కేశ వేణు

నిజామాబాద్ సిటీ, న్యూస్‌టుడే: రాబోయే రోజుల్లో ఇంటింటికి తిరుగుతూ తమ పార్టీ గురించి తెలియజేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని డీసీసీ అధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్ అన్నారు. నిజామాబాద్‌లోని కాంగ్రెస్ భవన్‌లో పార్టీ నగర అధ్యక్షుడు కేశ వేణుతో కలిసి ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామగ్రామాన తిరుగుతూ గతంలో పార్టీ చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకునేందుకు ఎంపీ, ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. పార్టీలకు అతీతంగా నేటి యువత ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే రోజులలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి యువత ముందుండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ మైనార్టీ నాయకుడు జావిద్ అక్రం, డీసీసీ నాయకులు గంగారెడ్డి, సుధాకర్ రావు, రాజారెడ్డి, నాగరాజు, సుదన్ పాల్గొన్నారు.

శాంతికి ముందుంటాం

● భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి అల్జాపూర్ శ్రీనివాస్



మాట్లాడుతున్న అల్జాపూర్ శ్రీనివాస్ తదితరులు

బోధన్, న్యూస్‌టుడే: సమాజంలో శాంతిని కాపాడటంలో తాము అందరికంటే ముందుంటామని, అయితే అరాచకాలు జులుంను మాత్రం సహించమని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి అల్జాపూర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన బోధన్‌లో విలేకరులతో మాట్లాడారు. రెంజల్ మండలం నీల గ్రామంలో చోటుచేసుకున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. హిందూవులను రెచ్చగొట్టే విధానాలను పోలీసులు నిర్భయంగా అణిచివేయాలన్నారు. ఇసుక మాఫియా నడుపుతున్న వ్యక్తులు అవినీతి సొమ్ముతో దాడులకు తెగబడుతున్నారని పేర్కొన్నారు. పోలీసుల స్పందన నిరాశాజనకంగా ఉందన్నారు. లోగడ పోలీసు శాఖ హోంగార్డుపై దాడి చేశారని గుర్తు చేశారు. సిబ్బందిపై జరిగిన దాడిని కప్పిపుచ్చారన్నారు. మహారాష్ట్ర పెళ్లి బృందంపై ఇటీవల రెంజల్ మండలంలో దాడి చేశారని పేర్కొన్నారు. శాంతిని చెడగొడుతూ రౌడీయిజం చెలాయిస్తున్న వారిని కఠినంగా అణిచివేయాలన్నారు.

నిజాంషుగర్స్ హామీ ఏమైంది..?

అధికారంలోకి వచ్చాక కేవలం వంద రోజుల్లో నిజాం షుగర్స్ ప్రైవేటీకరణ రద్దు చేసి ప్రభుత్వం నిర్వహణ బాధ్యతలు చేపడుతుందని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఏమైందని అల్జాపూర్ శ్రీనివాస్ ప్రశ్నించారు. నడుస్తున్న పరిశ్రమకు తాళం వేయించిన గొప్ప పాలకుడిగా కేసీఆర్‌ను అభివర్ణించారు. కర్మాగారం మూతబడటంతో బోధన్ గుర్తింపు దెబ్బతిందన్నారు. జీతాలు లేక శ్రామికులు, వారి కుటుంబాలు దయనీయంగా బ్రతుకుతున్నారన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కూడా కమలం వికసిస్తుందని జోస్యం చెప్పారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ మోసాలను వివరించాలన్నారు. పార్టీ నాయకులు సుభాష్, అడ్లూరి శ్రీనివాస్, అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

పేపర్ ప్లేట్స్ తయారుచేయు హైడ్రాలిక్ & పుల్లీ ఆటోమెటిక్ మెషిన్లు, నెలకు మంచి ఆదాయం. ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. బ్లూ ఇంపెక్స్. ✆ 076590 77712.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, సెల్: 99593 98108 (నో ఛార్జెస్).

COMPUTER EDUCATION

MULTIMEDIA

Winners Multimedia Training in NZB 100% well settled Students, Graphic, Web-3D's Max, Revit, Autocad, Spoken English, Video Editing. ✆: 8790231004.

EDUCATION

DISTANCE EDUCATION

ద్రావిడ విశ్వవిద్యాలయం అతి తక్కువ ఫీజులతో ఒకే సం॥లో SSC, ఇంటర్, BA, B.Com, B.Sc., MA., M.Com, M.Sc. (All Sub), MBA, MCA, MSW, సంప్ర: K. బసంతి, వివేకనంద దూర విద్యాకేంద్రం, NZB. ✆: 7396538600, 8341523941.

REAL ESTATE

HOUSE FOR SALE

NZB కంఠేశ్వర్‌లో 300 Sy E/F వీక్లీ మార్కెట్‌లో 70 Sy S/F ఇండ్లు అమ్మబడును. ఇండ్లు & ప్లాట్లు కొరకు సంప్రదించండి. ✆: 9440574435.

LAND FOR SALE

1 ఎకరం 6 గుంటలు పొలం కాలూర్‌లో అమ్మబడును. NZBకి అతిదగ్గరలో 4 కిమీ దూరంలో ఉంది. సం॥ 9652200253, 9989910410.

PLOT FOR SALE

NZB, గాయత్రినగర్, సాయిప్రియనగర్‌లో 100 గజాల వెస్ట్ ఫేస్ ప్లాట్ Size (20 X 45) అమ్మబడును. ✆: 9948802102.

హైద్రాబాద్, ఇల్లుకట్టుకొనుటకు అనుకూలమైన HMDA లేఅవుట్ గేటెడ్ కమ్యూనిటీ గండిమైసమ్మ 'X' రోడ్స్ దగ్గర బాలానగర్ & మియాపూర్ నుండి 12KM రింగురోడ్ 1KM. Bank Loans స్పాట్ రిజి॥ ✆ 9912297624

హైద్రాబాద్ ఇల్లుకట్టుకొనుటకు అనుకూలమైన HMDA లేఅవుట్ గేటెడ్ కమ్యూనిటి గండిమైసమ్మ 'X' రోడ్స్ దగ్గర బాలానగర్ & మియాపూర్ నుండి 12KM రింగ్‌రోడ్ 1KM. Bank Loans స్పాట్ రిజి॥ ✆ 9912297624

LEASE / RENT

కమర్షియల్ బిల్డింగ్ For Rent or లీజుకు ఇవ్వబడును. H.No. 5-6-501/47, ద్వారకనగర్ గల బిల్డింగ్ కిరాయికి / లీజుకు సంప్రదించండి. ✆: 9346746099, 9346746088.

అర్గుల్ శివారులో NH-44ను అనుకొని ఉన్న ఎకరం 1-18 గుంటల స్థలం లీజుకు లేదా రెంటుకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆: 9493440646.

TO-LET

నిజామాబాద్‌లో వినాయక్‌నగర్ లక్ష్మి TVS షోరూంపైన 2nd Floorలో సింగిల్ బెడ్‌రూం అద్దెకు ఇవ్వబడును. రెసిడెన్షియల్ & కమర్షియల్‌కు అనువైనది. సం॥ ✆: 9949145708.

JOBS

Wanted Experienced Sales Executives in GHEE SEGMENT BOTH Hyd & Nizamabad (Dist) Salary Based on Exp. M/S Sri Laxmi Foods, Hyd. ✆ 8142043851/ 50

Wanted Experienced Marketing Executives for Clifton Portable Geyser at Sara Traders, Kumargally, NZB. Conact Cell: 7893073163.

Wanted Experienced Telugu First Language Teacher for 10th Class. Conatct: ✆: 7702136524.

Wanted Male Compounders and Experienced OT Sisters Can Preform Normal Delivery. Salary Depends Upon Experience. Contact: ✆: 9010177747, 9000297555.

Hyd లోని ప్రముఖ లి॥ కం॥లకై హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, సూ॥వైజర్స్ కా॥. జీ: 13-18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. చదువులేకున్నా జాబ్. ESI, PF సౌకర్యం. సంప్ర: 7993026169.

HYD 5 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. జీతం: 6వే- 12వేలు. Age: 18-25 రూం+ మీల్స్ ఫ్రీ. బస్‌పాస్ ఫ్రీ. ✆ 9581678034/ 8639879970

షేర్‌ఖాన్ ఆఫీస్‌లో పనిచేయుటకు SSC మరియు ఇంటర్ చదివిన 18 to 25 సం॥ మధ్య వయస్సుగల యువకులు కావలెను. సంప్రదించండి. ✆: 8185925547.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 9573602911/ 8341826233.

మీ జిల్లాలోని కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, టీంలీడర్స్, కం॥ఆపరేటర్స్, సె॥గార్డ్స్, రిసెప్షనిస్టు, టెలికాలర్స్ కావలెను. జీ: 13,300+ OT, రూం+మీల్స్ ఫ్రీ. ✆ 7036832127.

UPS ఇన్వర్టర్స్ RO సిస్టమ్స్ సర్వీసింగ్ కొరకు పాలిటెక్నిక్, ITI కలిగిన టెక్నిషియన్లు కావలెను. పార్ట్‌టైం / ఫుల్‌టైం. ✆: 9440090881, 7207388881.

ఫ్రంట్ బ్లేడ్ జాన్‌డీర్ ట్రాక్టర్ నడుపుటకు అనుభవంగల ట్రాక్టర్ డ్రైవర్ కావలెను. మంచి జీతం. సంప్ర॥ ✆: 9441317352.

NZB సిమెంట్ మార్కెటింగ్‌లో 2 సం॥ అనుభవంగల Tally & మ్యాన్వల్ ఆఫీస్ అసిస్టెంట్ కమ్ అకౌంటెంట్ (ఫుల్ టైం) కావలెను. Rtd. ప్రాధాన్యత ✆: 9985588811. nehasalesmktg@gmail.com.

Required Marketing Officer for Mobilisation of Unemployed Youth for Free Govt. Training & Placement Programe for MNC @ NZB. ✆: 9989686327.

పూజ కలర్ ల్యాబ్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్లు (M & F) మరియు వర్కర్లు కావలెను. బిగ్ 'C' ప్రక్కన, బస్టాండ్ దగ్గర, NZB. ✆: 8121072072.

Wanted Teachers Biology, Chemistry for High School Qul: M.Sc (B.Ed) Part Time (Or) Full Time. Pre-Primary Incharge Qul: Any Degree. Good English Fluency is must. Send Resume to rajanardhan@gamil.com. Mallareddy Memorial School V & M Varini. Cont: 9440466055.

S.K.V.R కంపెనీలో పనిచేయుటకు BSc (కెమిస్ట్రీ), ITI ఆల్‌ట్రేడ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ బాయ్స్ సూపర్‌వైజర్స్, లేడిటెలికాలర్స్ కావలెను. జీతం:10000 To 17000/-PM డైరెక్ట్ ✆ 9553650060/ 9553633437

ఫీజులేదు: Hydలోని ప్రముఖ లిమిటెడ్ కంపనీలకై హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్ సూ॥వై॥ కా॥ జీ. 13-18 వేలు రూం+మీల్స్ ఫ్రీ చదువు లేకున్న స్పాట్‌జాయినింగ్ ✆ 7997193070.

ప్రముఖ పక్షపత్రికకు చురుకైన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్- అర్హత: ఇంటర్ - డిగ్రీ, Age: 20 - 30 సం. లోపు. స్వంత 2 వీలర్. ✆ 98481 13036, 99891 13036.

కావలెను: రికవరీ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. నిమిత్ చిట్స్ ప్రై.లి. ఆర్యనగర్, ఉప్పల మల్లయ్య పెట్రోల్ పంపు ఎదురుగా, నిజామాబాద్. ✆: 9059664686.

లక్ష్మి TVS 2 వీలర్ షోరూమ్‌లో పనిచేయుటకు ఆఫీస్ బాయ్, వాషింగ్ బాయ్ & సెక్యూరిటీ గార్డ్ కావలెను. ఫొటో & బయోడాటాతో ఈ చిరునామాలో సంప్రదించగలరు. లక్ష్మి TVS, రాజీవ్‌గాంధీ x రోడ్, వినాయక్‌నగర్, నిజామాబాద్. Cell: 9949145708.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు అనుభవం ఉన్న సేల్స్‌మెన్స్ కావలెను. టూ వీలర్ తప్పనిసరి. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆: 8464848684.

నిజామాబాద్‌లో సిగరెట్ సేల్స్‌మెన్స్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులు సంప్రదించండి. కనీస జీతం 10,000/- ఆపైన సంపాదన. ✆: SV. 9949513772, WD: 9949588070.

MARKETING / SALES

హైద్రాబాద్ మసాల కంపెనీ కొరకు FMCG లో అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ నిజామాబాద్ జిల్లా కొరకు కావలెను., సాలరీ+TA+DA+ ఇన్‌సెంటివ్స్ ఇవ్వబడును. ఆసక్తి గల వారు సంప్ర॥ kitchenstarmasalas03@gmail.com ✆ 09505645640/ 07330647673

FACULTY / TEACHERS

Wanted E/M Teachers for L/Sec & Social for H/Sec. వార్డెన్, ఆయాలు కావలెను. V.Nagar, NZB. ✆: 9494303399, 7396472799.

ప్రశ్నే ప్రజల ఆయుధం కావాలి



సంస్మరణ సభలో మాట్లాడుతున్న డాక్టర్ రామ్మోహన్‌రావు

శివాజీనగర్, న్యూస్‌టుడే: ప్రశ్నే ఎన్నో అంతరాలను, సామాజిక అంశాలను వెలికి తీసిందని, ప్రశ్నే ప్రజల ఆయుధం కావాలని చాటి చెప్పిన వ్యక్తి డాక్టర్ పీఎం భార్గవ అని జన విజ్ఞాన వేదిక జాతీయ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రామ్మోహన్‌రావు అన్నారు. సోమవారం కోటగల్లీలోని జంపాల చంద్రశేఖర ప్రసాద్ ట్రస్టు గ్రంథాలయంలో ఆకుల పాపయ్య అధ్యక్షతన ప్రముఖ శాస్త్రవేత్తలు డాక్టర్ పీఎం భార్గవ, డాక్టర్ యశ్‌పాల్, డాక్టర్ వి.ఆర్.రావుల సంస్మరణ సభను చేపట్టారు. దీనికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. మూఢ నమ్మకాలను వ్యతిరేకించి ప్రచారం చేసిన మేధావి భార్గవ న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులం, మతం పేరుతో విభజించి పాలిస్తున్నాయని, మూఢనమ్మకాలను, మతతత్వాన్ని పెంచి పోషిస్తుందన్నారు. తమను తాము చంపుకొనే స్థితికి మూఢనమ్మకాలు దిగజారుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మానవహక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గొర్రెపాటి మాధవరావు మాట్లాడుతూ. .సైన్సును సమాజానికి అనుసంధానం చేయడంలో ముగ్గురు శాస్త్రవేత్తలు కృషి చేశారని తెలిపారు. పెట్టుబడిదారుడి దగ్గర నైపుణ్యం కలిగిన పరిశోధకులు కార్మికులుగా మారారన్నారు. సైన్సుకు, శాస్త్రవేత్తలకు స్వేచ్ఛ కావాలన్నారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్రకార్యదర్శి సంగం, భూమయ్య, నర్సయ్య, గంగాధర్, శ్రీధర్, గంగాధర్, అరుణ, అనంత, స్వప్న, మురళి, రవి, శివకుమార్, అన్వేష్, మహేందర్, సౌందర్య, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన పీఆర్టీయూ సభ్యులు

నిజామాబాద్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: పీఆర్టీయూ నూతన జిల్లా కార్యవర్గం సోమవారం ఎంపీ కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గానికి ఎంపీ కవిత అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బీరెల్లి కమలాకర్ మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేందుకు కృషి చేయాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, లక్ష్మణ్, కృష్ణారెడ్డి, నరసింహరావ్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ కవితతో పీఆర్టీయూ నూతన కార్యవర్గం

గణేశ్ మండపాల వారు అనుమతి తీసుకోవాలి

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని గణేశ్ మండపాల నిర్వాహకులు తాత్కాలిక విద్యుత్తు విద్యుత్తు కనెక్షన్ కోసం తప్పనిసరిగా విద్యుత్తు శాఖ అనుమతి తీసుకోవాలని ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ప్రభాకర్ సోమవారం ఒక ప్రటనలో కోరారు. గణేశ్ మండపాల వద్ద లైటింగ్, చిన్నచిన్న బల్బులు, మెర్క్యూరీ లైటింగ్ వంటివి ఏర్పాటు చేయడం కోసం అనుమతి లేకుండా అక్రమంగా తీగలు వేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యుత్తు ప్రమాదాలు జరిగి గత సంవత్సరం ఇద్దరు మృతి చెందిన విషయం దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా విద్యుత్తు శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. నిబంధనల ప్రకారం ఒక కిలోవాట్ వరకు రూ.1,406, 1 కేవీ నుంచి 1.5 కేవీ వరకు రూ.2,085, 1.5 కేవీ నుంచి 2 కేవీ వరకు రూ. 2,745, 2 కేవీ కంటె ఎక్కువ కావాలనుకుంటే రూ. 2,745తో పాటు ఒక్క కేవీకి 1,406 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నిబంధన పత్నుసరిగా పాటించాలని కోరారు. విద్యుత్తు కనెక్షన్‌కు అనుమతి 10 రోజులు ఉంటుందన్నారు.

రేపటి నుంచి తెవివి వసతి గృహం ప్రారంభం

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి), న్యూస్‌టుడే: విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఈ నెల 16 నుంచి తెలంగాణ విశ్వ విద్యాలయం వసతి గృహాలు ప్రారంభమవుతాయని వార్డెన్ డాక్టర్ బేతాళ సాయిలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వసతి గృహంలో ఉండే విద్యార్థులు పూర్వ బకాయిలు చెల్లించి చేరాలని కోరారు. పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకుపోయినందున భోజన వసతి నడపలేని స్థితిలో ఉన్నామని, ప్రతి విద్యార్థి బకాయిలు చెల్లించాలన్నారు.

మాట తప్పం.. పంట ఎండనివ్వం

(మొదటి పేజీ తరువాయి) ఖరీఫ్ సమయానికి నిజాంసాగర్‌లో కొద్దిపాటి నీరు మాత్రమే నిల్వ ఉంటోంది. సింగూరు నుంచి నీటిని విడుదల చేస్తేనే ఆయకట్టు పొలాలకు జీవం పోసినట్లు అవుతుంది. ఈసారి ఇప్పటి వరకు సింగూరు జలాలు విడుదల చేయకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజాంసాగర్ గరిష్ఠ నీటి సామర్థ్యం (1405 అడుగుల వద్ద) 17.80 టీఎంసీలు. జలాశయంలోకి సెప్టెంబరు, అక్టోబరులో మాత్రమే వరద నీరు వస్తోంది. రబీ సాగుకు నీటి లభ్యత సమృద్ధిగా ఉంటోంది. అయితే ఖరీఫ్‌లో పంటలు సాగు చేసే సమయానికి మాత్రం జలాశయంలో కొద్ది పాటి నీరు మాత్రమే ఉంటుంది. ఈ సమయంలో సింగూరు నుంచి న్యాయంగా రావాల్సిన జలాలు వస్తేనే ఖరీఫ్ పంటల సాగు కళకళలాడుతుంది. ఆయకట్టులో బోరుబావులు ఉండటంతో నీటి కొరత తలెత్తకుండా సాఫీగా పంట చేతికి వస్తుంది.

నిజాంసాగర్ జలాశయంలో నీటి మట్టం

సంవత్సరం	నీటిమట్టం (అడుగుల్లో)	టీఎంసీలు	నెల
2003-04	డెడ్‌స్టోరేజి	---	---
2004-05	డెడ్‌స్టోరేజీ	---	---
2005-06	1402	13.78	నవంబరు
2006-07	1405	17.80	అక్టోబరు
2007-08	1396	7.59	డిసెంబరు
2008-09	1405	17.80	సెప్టెంబరు
2009-10	డెడ్‌స్టోరేజీ	---	---
2010-11	1405	17.80	సెప్టెంబరు
2011-12	1405	17.80	సెప్టెంబరు
2012-13	1392.37	5.18	అక్టోబరు
2013-14	1405	17.80	అక్టోబరు
2014-15	1398.84	6.07	జూన్
2015-16	డెడ్‌స్టోరేజి	---	---
2016-17	1405	17.80	సెప్టెంబరు
2017-18	1380	1.31	ఆగస్టు

40 రోజులు దాటుతోంది

ప్రస్తుతం వరి వేసి 40 రోజులు దాటిపోతున్నా నిజాంసాగర్ నీటి విడుదల ఊసే లేదు. బోరుబావుల్లో నీరు కూడా అడుగంటడంతో సుమారు వేల ఎకరాల్లో పంట దెబ్బతినే స్థాయికి వచ్చింది. ప్రస్తుతం సింగూరు జలాలను విడుదల చేస్తే ఆయకట్టు రైతులు గట్టెక్కే వీలుంది.

ఆదివారం కురిసిన వర్షంతో

ఉమ్మడి జిల్లాలో ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి నిజాంసాగర్‌లోకి 240 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. జలాశయంలో ఎగువ భాగంలో వర్షాలు కురవడంతో నేటి ఉదయం వరకు వరదనీరు వచ్చే ఆస్కారం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఎల్లారెడ్డి మండల పరిధిలోని కల్యాణి జలాశయం ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి నిండింది. 0.32 టీఎంసీల సామర్థ్యం ఉన్న ఈ జలాశయం తూమును తెరిచి 250 క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువలోకి సోమవారం మధ్యాహ్నం నుంచి విడుదల చేస్తున్నారు. నేటి మధ్యాహ్నం వరకూ నీటిని విడుదల చేసే పరిస్థితి ఉంటుంది.

సింగూరు నుంచి నీటి విడుదల తీరు ఇది

సంవత్సరం	నీటి మట్టం (మీటర్లలో)	నిల్వ టీఎంసీలు	నిజాంసాగర్‌కు విడుదల	చేరిన నీరు	నీటిని విడుదల చేసిన నెల
2003-04	522.29	23	6	3.3	జనవరి
2004-05	వ.డె.చే.	---	---	---	---
2005-06	522.15	22.37	8	7.2	మార్చి
2006-07	522.12	22.22	8	7.30	మార్చి
2007-08	521.09	18.54	4.82	4.30	డిసెంబరు
2008-09	522.28	23.00	7	6.11	మార్చి
2009-10	519.05	12.14	2.5	2.10	జనవరి
2010-11	522.60	24.75	8.30	6.24	మార్చి
2011-12	522.60	24.75	8	6.03	ఫిబ్రవరి
2012-13	వ.డె.చే.	---	---	---	---
2013-14	522.44	23.78	4.30	2.74	ఫిబ్రవరి
2014-15	వ.డె.చే.	---	---		
2015-16	వ.డె.చే.	---	---		
2016-17	మంజీర నదికి భారీగా వరద రావడంతో సింగూరు, నిజాంసాగర్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడదల చేశారు.				

(⊸ వ.డె.చే. : వర్షాభావంతో డెడ్‌స్టోరేజీకి చేరుకుంది)

నిజాంసాగర్‌లోకి వరదనీరు

నిజాంసాగర్ : ఆదివారం రాత్రి నుంచి సోమవారం వేకువజామున వరకు కురిసిన భారీ వర్షానికి వరద నీరు పొంగి ప్రవహిస్తోంది.

◆ కళ్యాణి ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో ఒక్కసారిగా రావడంతో ఉదయం నాటికి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 409.50 మీటర్లకు చేరింది. ఎగువ భాగం నుంచి వస్తున్న 250 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నీటిని అంతే స్థాయిలో నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా ఆయకట్టుకు విడుదల చేస్తున్నారు.

◆ సింగీతం ప్రాజెక్టులోకి కూడా ఎగువ భాగం నుంచి 500 క్యూసెక్కుల చొప్పున ఇన్‌ఫ్లో ప్రవహిస్తుండడంతో ప్రాజెక్టులో నీటి మట్టం పెరుగుతూ వస్తుంది. సింగీతం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 416.50 మీటర్లకు గాను 413.50 మీటర్లకు చేరుకుంది.

◆ నిజాంసాగర్ ప్రాజెక్టులోకి కూడా ఎగువ భాగం నుంచి 243 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ప్రవహిస్తున్నట్లు ఏఈఈ శివ తెలిపారు. సోమవారం సాయంత్రానికి నిజాంసాగర్ ప్రాజెక్టులో 1380.00 అడుగులతో 1.31 టీఎంసీల నీరు నిలువ ఉన్నట్లు తెలిపారు.

ఊపిరి బిగపట్టాల్సిందే

(మొదటి పేజీ తరువాయి) ఆక్సిజన్ సరఫరా చేసే ప్రధాన కేంద్రం, ప్రతి పడక వద్ద పరికరాలు బిగించారు. ఈ వ్యవస్థ ప్రారంభానికే పరిమితం అయింది. ఒకే అంతస్తుకు పరిమితం చేసినా అక్కడ కూడా సరిగా ఆక్సిజన్ అందటం లేదు.. చాలాసార్లు సిలిండర్లు తీసుకొచ్చి రోగులకు అందిస్తున్నట్లు సిబ్బంది చెబుతున్నారు.

● ప్రస్తుతం కేవలం ఒకే అంతస్తుకే ఈ విధానం పరిమితం చేశారు.

● పిల్లల వార్డు, బాలింతల వార్డులో ఎక్కడా సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ పనిచేయడం లేదు.

సెక్యూరిటీ గార్డులే ఆపరేటర్లు

● నిబంధనల ప్రకారం సెంట్రల్ ఆక్సిజన్ విధానాన్ని నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక ఆపరేటర్(టెక్నీషియన్) తప్పనిసరిగా ఉండాలి.

● జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నిర్మించి ఐదేళ్లు గడిచినా ఇప్పటికే ఆపరేటర్‌ను నియమించలేదు.

● విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డులు, వార్డు బాయ్‌లే ఆపరేటర్లుగా వ్యవహరిస్తున్నారు.

● విధుల్లో ఉన్న సిబ్బంది ఆక్సిజన్ కేంద్రానికి వెళ్లి ఆన్‌చేస్తేనే ఈ విధానం పని చేస్తుంది. పొరపాటున మరిచి పోయినా, సిలిండర్లలో ఆక్సిజన్ ఖాళీ అయినా చూసేవారు లేరు.

● ఆక్సిజన్ అందడం లేదని రోగిచెప్పడమో, అక్కడ ఉన్న నర్సింగ్ సిబ్బంది గమనించటమో తప్ప మరో మార్గం లేదు. ఈ విషయంలో ఏమాత్రం పొరపాటు జరిగినా మరో గోరఖ్‌పూర్ ఘటన తప్పదు.

సిలిండర్లే దిక్కు

● నిబంధనల ప్రకారం అత్యవసర స్థితిలో ఉన్న వ్యక్తికి వెంటిలేటర్ ఏర్పాటు చేస్తారు. శిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న చిన్నారులకు కచ్చితంగా సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ద్వారా ప్రాణవాయువు అందించాలి. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఇప్పటి వరకు కేవలం ఆక్సిజన్ సిలిండర్లను మాత్రమే ఉపయోగిస్తున్నారు.

● వీటిని ఉపయోగించడం వల్ల ఫలితం లేదని వైద్య నిపుణులు స్పష్టంగా చెబుతున్నారు. ఎందుకంటే సెంట్రల్ విధానంలో ప్రత్యేక యంత్రాల ఒత్తిడితో పంపింగ్ చేయడం వల్ల రోగికి ఆక్సిజన్ ఫోర్స్‌తో(రోగికి అందాల్సిన ఒత్తిడితో) అందుతుంది. సిలిండర్లతో ప్రాణవాయువు కావల్సిన వేగంతో అందదని, మొక్కుబడి తంతుగానే ఉంటుందని ఒక వైద్యనిపుణుడు చెప్పడం గమనార్హం.

అస్తవ్యస్తంగా సరఫరా




పిల్లల వార్డుకు సిలిండర్లను తీసుకెళ్తున్న సిబ్బంది

● జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఆక్సిజన్ సరఫరా అస్తవ్యస్తంగా ఉంది. సోమవారం జిల్లా ఆస్పత్రిలో 'న్యూస్‌టుడే' పరిశీలించగా ఏఒక్కరికి ఆక్సిజన్ అందించినట్లు కనిపించలేదు. కేంద్రం వద్ద పిచ్చిమొక్కలు పెరిగి అస్తవ్యస్తంగా ఉంది.

● చాలా వార్డుల్లో సెంట్రల్ పైప్‌లైన్ ఉన్నా పరికరాలు నిరుపయోగంగా ఉన్నాయి. కొన్నింటికి పరికరాలు ఏర్పాటు చేయకుండా వదిలేశారు.

● ఆక్సిజన్ సిలిండర్లు అయిపోగానే స్ట్రెచర్‌పై తీసుకెళ్లడం, తీసుకురావడం కనిపించింది.

● పిల్లల వార్డులో సెంట్రల్ వ్యవస్థ ఉన్నా ఆక్సిజన్ సరఫరా మాత్రం లేదు. ఇదేమిటని ప్రశ్నిస్తే పైప్ లైన్ లీకేజీలని సిబ్బంది సమాధానం ఇచ్చారు.



ఆస్పత్రి వెనుక భాగంలో పిచ్చిమొక్కల మధ్యలో కేంద్రం

కదలని దస్త్రం

● ఆక్సిజన్ సిలిండర్లు ఏర్పాటు చేయడం, అవి ఎప్పుడు ఖాళీ అవుతాయో తెలియకపోవటం, ప్రతిసారి వాటిని మార్చడం.. తదితర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ద్రవ(లిక్విడ్) ఆక్సిజన్ వినియోగించే విధానం అందుబాటులోకి వచ్చింది.

● గాంధీ, ఉస్మానియా, వరంగల్ కాకతీయ, ఆదిలాబాద్ రిమ్స్ వంటి వైద్యకళాశాల అనుబంధ ఆస్పత్రుల్లో రోగులకు దీనిని సెంట్రల్ విధానంలో అందిస్తున్నారు.

● నిజామాబాద్ జిల్లా ఆస్పత్రిలో మాత్రం ఇప్పటి వరకు దీని ఏర్పాటుకు దస్త్రం ముందుకు కదలటం లేదు. ద్రవ(లిక్విడ్) ఆక్సిజన్‌ను ఒక్కసారి అందుబాటులో ఉంచితే నెలరోజుల వరకు నిరంతరంగా పనిచేస్తుంది. నెలకు ఒక్కసారి పరిశీలిస్తే సరిపోతుంది.

అందని బిల్లులు

● ప్రస్తుతం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిత్యం 7 నుంచి 10 వరకు పెద్ద సైజు ఆక్సిజన్ సిలిండర్లు ఉపయోగిస్తున్నారు. కొన్నిసార్లు చిన్నవి కూడా వినియోగిస్తున్నారు.

● మొత్తం మీద నెలకు సరాసరి 200 వరకు వినియోగిస్తున్నారు.

● వీటిని సరఫరా చేసే వ్యక్తికి నెలల తరబడి బిల్లులు చెల్లించలేని దుస్థితి కొనసాగుతోంది.

● ఆస్పత్రి అభివృద్ధి నిధి నుంచి చెల్లించాలంటే అభివృద్ధి సంఘం సమావేశం ఏర్పాటు చేయాల్సి ఉంది.

● ఆరు నెలలు గడిచినా ఇప్పటి వరకు సమావేశం ఏర్పాటు చేయలేదు. నిధులేమో సమయానికి రావడం లేదు. బిల్లులు సమయానికి చెల్లించకపోవటంతో సిలిండర్లు సరఫరా చేయలేనంటూ గుత్తేదారు చెప్పినట్లు సమాచారం.

నిపుణులు లేరు:

డాక్టర్ రాములు,
ఆస్పత్రి సూపరింటెండెంట్

సెంట్రల్ ఆక్సిజన్ పైప్‌లైన్ ఏడంతస్తులకు ఉంది. కానీ పైప్‌లైన్ లీకేజీల వల్ల ప్రస్తుతం ఒకే అంతస్తుకు సరఫరా చేస్తున్నాం. మిగతా అంతస్తులకు సిలిండర్లనే వినియోగిస్తున్నాం. నిపుణులు లేక వార్డు బాయ్‌లు, సెక్యూరిటీ సిబ్బంది సహాయంతో నిర్వహణ నడుస్తోంది. బిల్లుల చెల్లింపు కొద్దిగా ఆలస్యం అయింది. త్వరలోనే చెల్లించే ఏర్పాట్లు చేస్తాం.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

వర్ని,న్యూస్‌టుడే: కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికలు ఇచ్చి వస్తూ శ్రీధర్(45) రోడ్డుప్రమాదంలో మృతిచెందిన ఘటన మండలంలోని జాకోరా శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనగర్ గ్రామానికి చెందిన శ్రీధర్ తమ కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికలు ఇవ్వడానికి జాకోరా వెళ్లి తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న సైకిల్‌ను ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలపాలై ఘటనా స్థలంలోనే మృతిచెందారు. సైకిల్‌పై వస్తున్న నవీన్, రమేష్ అనే వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనంలో నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పల్లె వాకిట ప్రగతి స్వరాజ్యం

అడుగేస్తే గాంధీజీ కలలు సాధ్యమే
◆ నేడు స్వాతంత్ర్య దినోత్సవం

న్యూస్‌టుడే, బోధన్ పట్టణం, నిజామాబాద్ సాంస్కృతికం

గ్రామ స్వరాజ్యంతోనే దేశ ప్రగతి సాధ్యమని గాంధీజీ విశ్వసించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 70 వసంతాలు గిర్రున తిరిగిపోయినా ఆయన కలల గ్రామ స్వరాజ్యం కలగానే మిగిలిపోయింది. ఇంకా గ్రామీణ భారతం మౌలిక వసతుల కోసం కొట్టుమిట్టాడుతోంది. నిధుల లేమి.. ప్రణాళికాలోపం.. కొరవడిన సమష్టితత్వం.. వెరసి దేశ ప్రగతికి పట్టుగొమ్మలుగా విలసిల్లాల్సిన పల్లెల్లో ప్రగతి ఆమడ దూరంలోనే ఉంటోంది. అయితే కొన్ని గ్రామాలు అందుకు భిన్నంగా ప్రగతి బాటలో నడుస్తున్నాయి. వందల్లో ఒకటీ అరా ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఆర్థిక సమృద్ధి సాధించడంలో ఒక గ్రామం ఆదర్శంగా నిలిస్తే... వివాద రహితంగా.. మద్యానికి దూరంగా.. సామాజిక రుగ్మతలను పారదోలడంలో.. ఇలా తమదైన ముద్ర వేసుకుంటున్నాయి. మిగతా గ్రామాలు ఆ స్ఫూర్తిని తీసుకుంటే అన్ని గ్రామాలు 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొనే నాటికైనా అభివృద్ధి బాట పడతాయి. క్విట్ ఇండియా ఉద్యమంలో నాడు అందరూ..

'సాధిస్తాం లేదా ప్రాణాలర్పిస్తాం' అనే నినాదంతో ఉద్యమించారు. ఇప్పుడు ప్రధాని మోదీ 'మేం సాధిస్తాం.. తప్పకుండా చేస్తాం' అనే పిలుపునిచ్చారు. ఆ స్ఫూర్తితో పల్లెలను ఆదర్శగ్రామాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. అందుకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రగతి బాటలో పయనిస్తున్న ఈ గ్రామాలను ఆదర్శంగా తీసుకుందాం.



'అహింసా' వారి పంథా

నందిగామ... ఇది నవీపేట మండలంలో ఉన్న ఒక గ్రామం. ఈ పల్లెను జిల్లాలో వివాద రహిత గ్రామంగా ప్రకటించడానికి న్యాయ సేవా సమితి ఎంపిక చేసింది. ఇక్కడ నుంచి గత రెండేళ్లుగా ఒక్క కేసు పోలీసు స్టేషన్‌కు రాకపోవడంతో ఈ అవకాశం దక్కింది. మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం ఎన్నికల సమయంలో గ్రామంలో తలెత్తిన వివాదంతో గ్రామస్థులు, పోలీసులు రెండు వర్గాలుగా మారి ఘర్షణకు దిగారు. ఈ నేపథ్యంలో పోలీసులు 32 మందిపై కేసు నమోదు చేయగా గ్రామస్థులు ఏడాది పాటు కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఇలా అయితే మనమే నష్టపోతున్నామని గుర్తించిన గ్రామ పెద్దలు 18 కుల సంఘాల ప్రతినిధులతో ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని వివాదాలను గ్రామంలోనే పారదర్శకంగా పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. అలా రెండేళ్లుగా గ్రామం నుంచి ఎవరూ పోలీసు స్టేషన్ గడప తొక్కలేదు. ఈ విషయాన్ని గుర్తించిన న్యాయస్థానం వివాద రహిత గ్రామంగా ఎంపిక చేయాలని యోచించింది. . జాతీయోద్యమంలో గాంధీజీ అనుసరించిన అహింసా పద్ధతి ప్రపంచాన్ని ఆకర్షించింది. ఆ విధానాన్ని అనుసరించి కొన్ని దేశాలు మంచి ఫలితాలు సాధించాయి. నందిగామ గ్రామస్థులు సైతం ఒక్క ఘటన అనంతర పరిణామాలతో కనువిప్పు పొంది వివాదాలకు దూరంగా ఉండాలని నిశ్చయించుకున్నారు. ఆచరించి చూపించారు. రెండేళ్లుగా వివాదాలను గ్రామంలోనే పరిష్కరించుకుంటున్నారు. ఫలితంగా వారికి పోలీసు స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగడంతో అయ్యే వ్యయ, ప్రయాసలకు దూరమయ్యారు. సమస్యలతో సతమతమయ్యే సమయం పనిపై కేంద్రీకరించడంతో ఆదాయం వృద్ధిపరచుకోవడానికి దోహదం చేస్తుంది. ఏటా జిల్లాలో నమోదవుతున్న నేరాల సంఖ్య ఆధారంగానే నిజామాబాద్‌ను కమిషనరేట్ స్థాయికి పెంచారు.



ఆర్థిక శక్తిగా అబల

రెంజల్... మండలంలో స్త్రీ నిధి రుణాల మంజూరులో నిర్దేశించిన రూ. 4.38 కోట్లు లక్ష్యం. కానీ, పంపిణీ చేసింది మాత్రం రూ. 5.29 కోట్లు. 117 శాతంతో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. అనుకున్న లక్ష్యంకంటే ఎక్కువ ఇవ్వడానికి కారణం వంద శాతం రాబట్టారు. ఈ రికవరీ సాధించడానికి మహిళలు తీసుకున్న రుణాన్ని ఆదాయవృద్ధికి సరైన విధానంలో ఖర్చు చేయడమే. రుణంతో ఉపాధి పొందుతూ వచ్చిన ఆదాయాన్ని తిరిగి చెల్లిస్తున్నారు. మహిళలు తీసుకుంటున్న రుణాలతో ఆదాయవృద్ధికి సంబంధించిన జీవనోపాధి రంగంపై పెట్టుబడి పెడితే రుణాల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు ఉండవు. మహిళల ఆర్థిక స్వావలంబనలో ఒక్కో గ్రామం, మండలం ఏదో ఒక విధానంలో ఉన్నతంగా రాణిస్తుంది. అందులో మహిళా సంఘాలు ఆచరణీయ విధానాలను అనుసరిస్తే పల్లె ప్రగతిలో మహిళల ఆర్థిక స్వావలంబన చేదోడువాదోడుగా నిలుస్తుంది.

3.48 (రూ. కోట్లు)
నిజామాబాద్‌లో ఏకగ్రీవ పంచాయతీలకు అందిన ప్రోత్సాహక నిధులు

1.93 (రూ. కోట్లు)
వందశాతం పన్నులు సాధించినందుకు లభించిన ప్రోత్సాహక సొమ్ము

10
ఉభయ జిల్లాల్లో మద్యపానం క్రయ విక్రయాలను నిషేధించిన గ్రామాలు

5 వేలు
ఉభయ జిల్లాల్లో వివిధ నేర ఘటనల్లో నమోదయ్యే కేసుల సంఖ్య

27 వేలు
ఉభయ జిల్లాల్లో మహిళా సంఘాల సంఖ్య

91 శాతం
నిజామాబాద్ జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగిస్తున్నది.

98 శాతం
నిజామాబాద్‌లో 100 శాతం పన్నుల వసూళ్లు సాధించిన గ్రామాలు

38
సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న నిజామాబాద్ గ్రామాలు

112
కామారెడ్డిలో ఓడీఎఫ్‌గా ప్రకటించిన గ్రామాలు


వ్యవసాయంలో 'అంకాపూర్' ఆదర్శం

అంకాపూర్... ఇది ఆర్మూర్ మండలంలో ఉన్న గ్రామం. కానీ ఈ గ్రామానికి విశ్వమంతా పేరుంది. ఇది ఒక్క రోజులో వచ్చింది కాదు. ఏళ్ల తరబడి తాము నమ్ముకున్న వ్యవసాయాన్ని రైతులు వినూత్న పద్ధతుల్లో చేయడంతో అందరూ వీరి సాగు విధానాలకు ఆకర్షితులవుతున్నారు. ఇక్కడి రైతుల్లో చాలా మందికి మూడెకల్లోపే భూమి ఉంటుంది. కానీ, ఉన్న కాసింత భూమిలోనే కాసులు పండిస్తుంటారు. ఏడాదిలో మూడు పంటలు పండిస్తూ విత్తనోత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి దేశ, విదేశాలకు ఎగుమతి చేస్తారు. వ్యవసాయోత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకున్నారు. అలా గ్రామంలో రైతులంతా అనుసరించిన విధానాలతో దేశవ్యాప్తంగా ఆదర్శ గ్రామంగా నిలిచింది అంకాపూర్. 'అంకాపూర్ ఆదర్శ గ్రామమని నేను చిన్నప్పటి నుంచి వింటున్నా' ఇది నేటి యువత మాట. అంకాపూర్ దేశీ చికెన్ వంటకాన్ని రుచి చూడటానికి ఇష్టపడే వారు ఆ గ్రామంలోని ఆదర్శ విధానాలను సైతం రుచి చూస్తే వ్యవసాయంలో గణనీయ మార్పులు తీసుకురావొచ్చు. ఇక్కడి రైతులు ఆధునిక పద్ధతులను త్వరగా స్వీకరిస్తారు. తమ నేలల స్వభావాన్ని బట్టి వినూత్న ప్రయోగాలతో సాగులో ప్రగతి సాధించడానికి తపిస్తారు. ఇదే తపన అన్ని పల్లెలు స్వీకరిస్తే అద్భుతమైన విజయాలు సాధించవచ్చు. సాగు నీటి వనరులు, నేల స్వభావం, మార్కెటింగ్ సదుపాయాలు, ఆధునిక పద్ధతులను అనుసరించడంలో ముందు వరుసలో ఉంటేనే ఈ విధమైన విజయం సాధించడానికి ఆస్కారముంటుంది.



బాల కార్మిక నిర్మూలనపై పోరాటం

వేల్పూరు... 2004 నుంచి ఈ మండలం బాల కార్మికులు లేని మండలంగా గుర్తింపు సాధిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం పిలుపు మేరకు మండలంలో అధికారులు, ప్రజా ప్రతినిధులంతా కలిసి కృషి చేసి బడిఈడు పిల్లలెవ్వరూ బడి బయట లేకుండా చర్యలు తీసుకున్నారు. అప్పటి నుంచి నేటి వరకు బాల కార్మికులు లేని మండలంగా గుర్తింపు సాధిస్తూనే ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు బడుల్లో ఎక్కడో ఒకచోట పిల్లలు చదువు కొనసాగిస్తారు. గుర్తింపు రావడం కష్టం. వచ్చిన పేరు నిలబెట్టుకోవడానికి మళ్లీ అంతే కష్టపడాల్సి ఉంటుంది. దేశ భవిత నేటి బాలలపైనే ఆధారపడి ఉంటుంది. వారిని దేశానికి ఉపయుక్తమైన మానవ వనరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత సమాజంపై ఉంటుంది. చదువుతో లభించే విజ్ఞానం గ్రామ అభ్యున్నతికి ఏదో ఒకరోజు ఉపయోగపడుతుంది. ఇదే విషయాన్ని నమ్మిన మండల ప్రజలు బాలలకు చదువు చెప్పిస్తున్నారు. అక్షరాస్యతతో అనేక సామాజిక రుగ్మతలను పారదోలడానికి ఆస్కారం ఉంటుంది.



ఆర్థిక... వేల్పూర్

వేల్పూరు... జిల్లా నుంచి 2015-16 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయిలో ఆర్థిక స్వయం సమృద్ధి సాధించిన పంచాయతీగా పురస్కారం అందుకుంది. గ్రామంలో 16 దుకాణాలతో వ్యాపార సముదాయం, ఒక భవనాన్ని నిర్మించి ఆంధ్రా బ్యాంకుకు అద్దెకిచ్చారు. ఇక పంచాయతీ ప్రధాన ఆదాయ వనరుల సమీకరణలో భాగంగా ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేశారు. ఈ విధానంతో పంచాయతీకి రావాల్సిన ప్రతి రూపాయి ఖాతాలో జమవుతోంది. ఆస్తి పన్ను, లేఅవుట్, భవన నిర్మాణ అనుమతులు ఇలా అన్నింటినీ ఆన్‌లైన్ పరిధిలోకి తీసుకొచ్చారు. అన్ని రకాలుగా పంచాయతీకి ఏటా రూ. 40 లక్షలకు పైగా ఆదాయం సమకూరుతోంది. పన్నుల వసూళ్లలో వందశాతం లక్ష్యం సాధిస్తారు. 2002 నుంచి సంస్కరణల బాట పట్టడంతో ఈ మార్పు సాధ్యమైంది. ఆర్థిక సమృద్ధి సాధిస్తే పల్లెల రూపు రేఖలు మారుతాయి. అందుకు వేల్పూరు పంచాయతీ చక్కటి బాటలు వేసుకుంది. జాతీయ స్థాయిలో మెరిసింది. ఈ సంస్కరణలు ఏ ఒక్కరి విజయమో కాదు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో సాధించిన విజయం. అధికారులు తీసుకున్న నిర్ణయాలను ప్రజలు ఆమోదించి అనుసరించడానికి ముందుకు రావడం విశేషం. ఇక్కడ సమష్టిగా సాగితే విజయం ఎలా సాధ్యపడుతుందనేది సుస్పష్టం. నిధులు లేవని కనీసం రాత్రి వీధి దీపాలు వెలిగించలేని దుస్థితిలో పల్లెలు కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. పల్లెల్లోని ఆదాయ వనరులను సమర్థంగా వినియోగించుకుంటే ప్రజల కనీస అవసరాలు తీర్చగలగడం కష్టమైన పని కాదు. అన్ని పల్లెలకు ఒకే రకమైన ఆదాయ వనరులుండాలని లేదు. కానీ తమ గ్రామంలో ఆదాయ వృద్ధికి ఉన్న మార్గాలను అన్వేషిస్తే సమస్యలు తీరుతాయి. ఇక్కడ చొరవ చూపే వారు అవసరం.


వేల్పూర్ గ్రామ ముఖచిత్రం

మద్యం ముట్టరు

గోద్మెగాం... పిట్లం మండలంలో 1800 వరకు జనాభా ఉన్న గ్రామమిది. దీనికి మద్యపాన నిషేధ గ్రామంగా గుర్తింపు ఉంది. ఏడేళ్ల కిందట ఒక వ్యక్తి తాగడానికి డబ్బులు ఇవ్వలేదన్న కారణంతో ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో బాధితుడు కోలుకున్నా గ్రామస్థులందరిలో కొత్త ఆలోచన రేకెత్తించాడు. కుటుంబాల్లో అనేక సమస్యలకు కారణమవుతున్న మద్యం విక్రయించడం, తాగడం నిషేధమని ఊరంతా కలిసి తీర్మానించారు. ఏడేళ్ల నుంచి ఈ నిషేధం కొనసాగుతోంది. ఎవరైనా ఈ నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే రూ. 10 వేల జరిమానా విధించాలని నిశ్చయించారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతల్లో ఒకటి మద్యం. సంపాదిస్తున్న దానిలో మద్యం కోసం వెచ్చిస్తున్న సొమ్ముతో సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. మద్యానికి బానిసలై ఒళ్లుగుల్ల చేసుకోవడం ఒక ఎత్తైతే నేరాలకు పాల్పడటం మరో భాగం. అనారోగ్యంతో తనువు చాలించినా, మద్యం మత్తులో నేరం చేసినా, లేక బలైనా వారి కుటుంబం చిన్నాభిన్నమవుతోంది. రోడ్డున పడుతున్న కుటుంబాన్ని ఆదుకునేవారు లేకపోతే అంతే సంగతులు. కుటుంబం, గ్రామాల్లో అశాంతికి కారణమవుతున్న మద్యానికి దూరంగా ఉండటం మేలు. ఈ మద్యానికి వ్యయం చేస్తున్న సొమ్ము పిల్లల చదువు, కుటుంబ అవసరాలు తీర్చుకోవడం, సౌకర్యాల వృద్ధికి వినియోగించుకోవచ్చు. అది కుటుంబంలో సంతోషాన్ని నింపుతుంది. కుటుంబాలు సంతోషంగా ఉంటే ఆ పల్లె మురిసిపోతుంది.

స్వచ్ఛత సాకారం

లింగుపల్లి, ఆంధ్రానగర్, సిద్ధాపూర్, నూత్‌పల్లి, లక్కంపల్లి, వెంకంపల్లి వంటి గ్రామాలన్నీ బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా పేరు పొందాయి. అధికారులు ఓడీఎఫ్‌గా ప్రకటించాలని గుర్తించినా అక్కడి ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో మిగతా గ్రామాలకంటే ముందు వరుసలో నిలిచాయి. బహిరంగ మల విసర్జన.. ఒక సామాజిక సమస్య. అంటువ్యాధులు సోకి ప్రాణాలు కోల్పోతున్న వారిలో ఎక్కువ మంది బహిరంగ విసర్జనతో వ్యాపించే వ్యాధులతోనేనని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అనారోగ్యం బారిన పడినా పని దినాలు కోల్పోవడంతో ఆ కుటుంబం ఆర్థికంగా చతికిల పడుతుంది. ఈ సమస్యకు స్వస్తి పలకాలంటే వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించాలి. ఇక పరిసరాల్లోనూ మురుగు సమస్య ఇబ్బందికరమే. అందుకు వెంకంపల్లిని ఆదర్శంగా తీసుకుని వ్యర్థ జలాలను భూగర్భంలోకి చేరనిస్తే మురుగు సమస్య దూరం అవుతుంది.



ప్రగతి మెట్లు నిర్మించారు

వెంకంపల్లి... నాగిరెడ్డిపేట మండలంలోని గ్రామమిది. 1998 వరకు ఇక్కడ వనరుల కొరత తీవ్రంగా ఉండేది. అదే సమయంలో వచ్చిన 'స్వాధ్యాయ' గ్రామ రూపురేఖలను మార్చేసింది. సంస్థ విధానాలు నచ్చడంతో ఊరంతా ఒక్కటయ్యారు. ఇంకుడు గుంతలు నిర్మించుకుని భూగర్భ జలాలు పెంచుకున్నారు. వ్యర్థ జలాలను భూమిలోకి చేర్చడంతో బహిరంగంగా మురుగు సమస్య తీరి స్వచ్ఛత సాధ్యపడింది. పెరటి సాగుతోపాటు వంద శాతం బిందు సేద్యంతో పంటల సాగుతో ప్రత్యేకతను చాటుకుంటున్నారు. చెరకు సాగులో ఎకరాకు 60 టన్నుల దిగుబడి సాధిస్తున్నారు. వనరుల కొరత నుంచి దశాబ్దన్నర కాలంలో సమృద్ధిని సాధించారు. ప్రకృతిని మనం ఎలా మలచుకుంటే అందుకు అనుగుణంగానే అభివృద్ధి ఉంటుందనడానికి ఈ గ్రామమే నిదర్శనం. వనరులలేమి నుంచి సమృద్ధి సాధించారు. తాము నమ్ముకున్న భూమిపైనే ఆధారపడి అక్కడి సహజ వనరుల సంరక్షణకు పూనుకున్నారు. అవి వారికి మంచి ఫలితాలనందించడంతో ఆర్థికంగా వృద్ధి సాధించి తమ పిల్లలకు బంగారు భవిష్యత్తును ప్రసాదించారు. గ్రామంలో సహజ వనరులను కాపాడుకోవాల్సిన ధర్మం అందరిపై ఉంటుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా సంరక్షణ బాధ్యతలను నిర్వర్తించాలి. ఆ బాధ్యతలపై అవగాహన పెంచుకోవడానికి అందరికీ ఆమోదయోగ్యమైన కట్టుబాట్లను ఏర్పరచుకుంటే మెరుగైన ఫలితం సాధించవచ్చు.


వెంకంపల్లి గ్రామం




- **1937**లో నిజామాబాద్ జిల్లా కేంద్రం నీలకంఠేశ్వరాలయం ప్రాంగణంలో ఆరో ఆంధ్ర మహాసభను నిర్వహించారు. కాశీనాథ్‌రావు ముప్కాల్కర్, గులాం ఆహ్మద్ సభ్యులుగా ఎన్నికయ్యారు.
- గ్రంథాలయోద్యమ ప్రభావంతో **1918**లో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేశారు.
- **1938**లో హైదరాబాద్‌లో స్వామి రామానందతీర్థ సత్యాగ్రహం చేశారు. నిజామాబాద్ నుంచి ఎందరో కార్యకర్తలు తరలివెళ్లారు. ఇందూరుకు చెందిన చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పడిగెల హన్మాండ్లు, నారాయణరెడ్డి, శంకర్, బ్రహ్మయ్య, లక్ష్మాగౌడ్, రంగారెడ్డి సత్యాగ్రహం చేసి జైలు పాలయ్యారు.
- ఇందూరు ఆర్యసమాజ్ కార్యకర్తలు ధైర్యంగా పోరాటం చేశారు. ప్రాణాలు కోల్పోయారు. **1939**లో రాధాకృష్ణ మోదాని అనే ఆర్య సమాజ్ కార్యకర్తను పోలీసు స్టేషన్ ఎదుటనే పొడిచి చంపారు.



- **1942**లో నిజామాబాద్‌కు చెందిన తులా విశ్వనాథరావు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని పుణెలోని ఎర్రవాడ జైలులో రెండేళ్ల జైలు శిక్ష అనుభవించారు.

- కామారెడ్డికి చెందిన కుర్రి బాలలింగం స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. సమర యోధుల సంఘానికి కన్వీనర్‌గా పనిచేశారు.
- ఆచార్య వినోభాబావే భూదానోద్యమ స్ఫూర్తితో మదన్‌పల్లికి చెందిన మాణికేశ్వరరావు పేదలకు 350 ఎకరాల భూమిని దానం చేశారు.




- **1947** ఆగస్టు 15న కామారెడ్డిలో విఠల్‌రెడ్డి నిజాం పోలీసుల కళ్లుగప్పి పురపాలక సంఘం భవనంపై త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు.
- **1947**లో ఆగస్టు 15న భారతావనికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో నిజాం నిషేధాజ్ఞలను ఉల్లఘించి జె. హన్మంత్‌రెడ్డి, రామన్న, వెంకటరెడ్డి, రాజన్న, యు. హన్మంత్‌రెడ్డి తదితరులు కఠిన కారాగార శిక్ష అనుభవించారు.
- **1947** ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున నిజామాబాద్ కుమార్‌గల్లీ హనుమాన్ వ్యాయామశాల ఆధ్వర్యంలో గంజుల నారాయణ, పోశెట్టి తదితరులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గోవా విముక్తి ఉద్యమంలో జిల్లాకు చెందిన వై.వి. సుబ్బారెడ్డి, విఠల్‌దాసు బృందం పాల్గొంది. సత్యాగ్రహం చేసి జైలు శిక్ష అనుభవించారు.
- జవహర్‌లాల్ నెహ్రూతో ఇందూరుకు మరిచిపోలేని అనుబంధం ఉంది. **1956**లో భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మూడు రోజుల పాటు సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జవహర్‌లాల్‌నెహ్రూ, ఇందిరాగాంధీ హాజరైయ్యారు.



స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం జరిగే పోరాటం అత్యంత పవిత్రమైంది. స్వేచ్ఛ కోసం ఎక్కడ పోరాటం జరిగినా అందుకు నేను సహకరిస్తాను. **- మహాత్మా గాంధీ**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు తెలంగాణాలో ఇంకా నిజాం పాలన ఉండేది. అయితే నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో స్వాతంత్ర్యోద్యమ పోరాటం కొనసాగింది. అటు భారత స్వాతంత్ర్యోద్యమంలో, ఇటు హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ప్రజలు ప్రముఖ పాత్ర వహించారు. గాంధీ, నెహ్రూలతో అనుబంధం కొనసాగించారు.




◆ అతివ అర్ధరాత్రి బయట తిరిగిననాడే మనకు నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లు.

◆ మంచి దేశాన్ని నిర్మించాలంటే, ముందు మంచి పౌరులను తయారు చేయాలి.

◆ ఆశ మానవుడుని గొప్పవాణ్ని చేస్తుంది. కానీ దురాశ నీచున్ని చేస్తుంది.

◆ అహింసే నా మతం.. అహింసే నా నమ్మకం. సర్వప్రాణుల మేలుకోరే మాతృమూర్తి వంటిది అహింస. – గాంధీజీ





మిర్ధాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల

రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా మిర్ధాపల్లి

నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్న ప్రధానోపాధ్యాయులు

మిర్ధాపల్లి (ఆర్మూర్ గ్రామీణం), ఆర్మూర్ మండలం మిర్ధాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైంది. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటలో జరిగే వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్‌కుమార్ పురస్కారం అందుకోనున్నారు. గత పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల వందశాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు పాఠశాల విద్యార్థులు యగ్నేష్, లోకేష్, స్నితిక్, శ్రావణ్‌లు 10/10 జీపీఏ సాధించి ప్రభుత్వ పాఠశాల సత్తాను చాటారు. పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు 10/10 జీపీఏ సాధించడంతో పాటు ఏడుగురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. పాఠశాల ఉపాధ్యాయుల సమష్టి కృషి, అంకితభావంతో సేవలు అందించడంతోనే ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికై ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నామని ప్రధానోపాధ్యాయులు సంపత్‌కుమార్ తెలిపారు. ఈ అవార్డు ద్వారా మా పైన మరింత బాధ్యతలు పెరిగాయన్నారు.

సిద్దులగుట్టపై భక్తజనుల సందడి

ఆర్మూర్, న్యూస్‌టుడే: ఆర్మూర్‌లోని నవనాథ సిద్దులగుట్ట సోమవారం భక్తులతో సందడి నెలకొంది. శ్రీకృష్ణ జన్మాష్టమి సెలవుదినం, శ్రావణ సోమవారం కావడంతో భక్తులు గుట్టకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి శివాలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. తెరాస పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజేశ్వర్‌రెడ్డి, రేవతి దంపతులు, ట్రాన్స్‌కో ఏఈ నటరాజ్ కుటుంబసభ్యులు, తెరాస పట్టణాధ్యక్షుడు కలిగోట గంగాధర్, పుష్పలత, కౌన్సిలర్ కొక్కుల రమాకాంత్, వసంత దంపతులు, యార్లగడ్డ దక్షిణమూర్తి, శ్రీదేవి దంపతులు, ఇండియన్ గ్యాస్ సీనియర్ సేల్స్‌మేనేజర్ వెంకట్రావు దంపతులు శివాలయంలో అభిషేకం, పూజలు చేశారు. భక్తులు శివాలయంలో, రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం యార్లగడ్డ దక్షిణమూర్తి, శ్రీదేవి దంపతులు భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ ఏనుగు శేఖర్‌రెడ్డి, సభ్యులు సుమన్, బోబిడే గంగాకిషన్, పీసీ.గంగారెడ్డి, మీనా చందు, డీవీఎస్.చక్రవర్తి, బోండ్ల ఆనంద్, సాయిరాజ్, కొడిగెల సుధాకర్, కిషన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. పిప్రిగల్లి భజన మండలి వారు చేసిన భక్తిగీతాలాపన, భజన అందరిని ఆకట్టుకున్నాయి.

సొంత కాళ్లపై నిలబడాలనేది వారి లక్ష్యం. కిరాణా దుకాణం, పశువుల పెంపకం, జిరాక్స్ సెంటర్ ఏర్పాటు చేసుకుని స్వయం సంమృద్ధి సాధించాలన్నది వారి అభిమతం. ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగానే ఉన్న వెనుకబడిన తరగతుల నిరుద్యోగులకు చేయూతనివ్వాల్సిన బీసీ కార్పొరేషన్ ...పాలకుల నిర్లక్ష్యం వలన నిధులు లేక నీరసిస్తోంది. 2015-16 ఆర్థిక ఏడాది లక్ష్యంలో సగం కూడా ఇప్పటికీ పూర్తి కాలేదు. గత ఏడాది కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం ప్రకటించకుండానే కాలం గడిచిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడిచినా కార్యాచరణ ప్రణాళిక కూడా పూర్తికాని పరిస్థితి నెలకొంది. గడిచిన అయిదేళ్లలో బీసీ కార్పొరేషన్‌లో అస్తవ్యస్త రుణాల పంపిణీలో సహ చట్టం ద్వారా వెలుగు చూసిన అంశాలపై కథనం.



రుణం...గగన కుసుమం

- రెండేళ్లుగా కార్యాచరణ లేని బీసీ కార్పొరేషన్
- వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి మీనమేషాలు

వేల్పూర్, న్యూస్‌టుడే

సమాచార హక్కు ఈనాడు ముందడుగు

ఉమ్మడి జిల్లాలో 2015-16 ఏడాదికి రాయితీ రుణాలపై భారీ లక్ష్యాలను నిర్ణయించారు. ప్రభుత్వం కూడా 80శాతం రాయితీ ఇవ్వడంతో ఆశావాహ నిరుద్యోగులు పెద్ద మొత్తంలో దరఖాస్తు చేసుకున్నారు.

అర్హుల ఎంపిక పూర్తయి రెండేళ్ల గడుస్తున్నా ఇంకా 711మందికి రాయితీ సొమ్ము అందలేదు. ప్రభుత్వం కార్పొరేషన్లకు ఇస్తున్న నిధులపై అడపాదడపా ఫ్రీజింగ్ కొనసాగించడం వలన సకాలంలో నిధులు రాలేదు. రాయితీ భారీగా ప్రకటించినా పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్ల పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా కార్పొరేషన్ పరిస్థితి తయారైంది. చివరకు జిల్లాలో ఆ ఆర్థిక ఏడాదిలో మంజూరైన 27 దోబీఘాట్లకు సగం వాటికి కూడా రాయితీ సొమ్ము మంజూరు చేయలేదు.

గత ఏడాది పరిస్థితి దారుణం.

గత ఆర్థిక ఏడాదిలో బీసీ కార్పొరేషన్ నుంచి రుణాల కోసం కార్యాచరణ ప్రణాళిక విడుదలవుతుందని నిరుద్యోగులు వెయ్యి కళ్లతో ఎదురు చూశారు. పాలకుల నిర్లక్ష్యం... రాష్ట్ర బీసీ కార్పొరేషన్ అలసత్వం వల్ల 2016-17 ఆర్థిక సంవత్సరం శూన్య ఏడాదిగా గడిచిపోయింది.



రుణం కోసం ఎదురుచూస్తున్నా: భాస్కర్, డిచ్‌పల్లి.



డిచ్‌పల్లి మండల కేంద్రంలో ద్విచక్ర వాహన దుకాణం ఉంది. వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకొనేందుకు బీసీ కార్పొరేషన్ కింద రుణం తీసుకుందామని ఎదురు చూస్తున్నాను. గత రెండేళ్లుగా రుణాలు ఇవ్వకపోవడంతో నాలాంటి నిరుద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి.

ఈ ఏడాది ప్రణాళిక ఏదీ..?

2017-18 ఆర్థిక ఏడాదిలో అప్పుడే మూడు నెలలు గడిచిపోయాయి. ఒక పక్క ఎస్సీ కార్పొరేషన్ కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నా బీసీ కార్పొరేషన్‌లో మాత్రం ఎటువంటి చలనం లేదు.

గత అయిదేళ్లలో బీసీ కార్పొరేషన్ రుణాల ప్రగతి

ఏడాది	రుణం మంజూరు యూనిట్లు.	రాయితీ అందించిన మంజూరు యూనిట్లు
2013. 14	1090.	1086.
2014. 15	663.	663.
2015. 16	1234	523.
2016. 17	కార్యాచరణ ప్రణాళిక	ప్రకటించలేదు.
2017. 18	కార్యాచరణ ప్రణాళిక	ప్రకటించలేదు.

కళాశాలలో స్వాగత సందడి

ఆర్మూర్, న్యూస్‌టుడే: ఆర్మూర్ క్షత్రియ జూనియర్ కళాశాల నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమం స్థానిక క్షత్రియ కల్యాణ మండపంలో ఎంతో ఉత్సాహంగా జరిగింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆట పాట, సాంస్కృతిక ప్రదర్శనలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రజాదరణ పొందిన సినిమా పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ విద్యార్థులు అలరించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగ, ఇతర కార్యక్రమాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. దేశంలో జీవిస్తున్న అన్ని మతాల వారు ఒక్కటేనని చాటిచెబుతూ, మత సామరస్యాన్ని ప్రబోధిస్తూ ప్రత్యేక ప్రదర్శన ద్వారా అందరిలో దేశభక్తిని రగిలించారు.

మార్కులు కాదు గుణ వికాసం ముఖ్యం

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర రీసోర్స్‌గ్రూపు సభ్యుడు, పుస్తక రచయిత అయాచితుల లక్ష్మణ్‌రావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మార్కులు ప్రధానం కాదని, గుణవికాసం ముఖ్యమని తెలిపారు. నేడు పలు విద్యాసంస్థల్లో చదువు పరీక్షలు, మార్కులకే పరిమితమవుతోందని, మార్కుల కంటే గుణం, శీలం, సంస్కారం, పెద్దలపట్ల గౌరవభావం ప్రధానమని పేర్కొన్నారు. విద్యార్థులు సన్మార్గంలో నడవాలని, క్రమశిక్షణతో మెదలాలని, మంచి నడవడిని అలవర్చుకోవాలని సూచించారు. క్షత్రియ కళాశాల ఛైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి, సామాజిక దృక్పథం కలిగి ఉండాలని, చక్కని వ్యక్తిత్వంతో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కళాశాల వైస్‌ఛైర్మన్ అల్జాపూర్ లక్ష్మీనారాయణ, కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్, కోశాధికారి అల్జాపూర్ గంగాధర్, ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అయాచితుల లక్ష్మణ్‌రావు





విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



సాఫ్ట్‌బాల్ ప్రాబబుల్స్‌కు ఎంపికైన బాలుర జట్టుతో ప్రతినిధులు

సాఫ్ట్‌బాల్ ప్రాబబుల్స్‌కు జిల్లా జట్టు ఎంపిక

మామిడిపల్లి (ఆర్మూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆర్మూర్ మండలం మామిడిపల్లి మానస హైస్కూల్ క్రీడా మైదానంలో సోమవారం సబ్ జూనియర్ (అండర్-16) సాఫ్ట్‌బాల్ ప్రాబబుల్స్ జిల్లా బాలుర జట్టుకు 25 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. వీరికి శిక్షణ శిబిరం నిర్వహించి తుది జట్టును ఎంపిక చేయనున్నట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, గంగామోహన్‌లు తెలిపారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు శివాని టెక్నో స్కూల్‌లో శిక్షణ శిబిరం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీడీ నర్సింగ్‌రావు, పీఈటీ లక్ష్మీనారాయణ, అనిల్, ప్రభాకర్, వినోద్, అశోక్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

వాడవాడలా జాతీయ పతాకాలు ఆవిష్కరించాలి

ఆర్మూర్, న్యూస్‌టుడే: శ్రీమాన్ పౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్మూర్‌లో పలువురికి జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొట్టూరు అశోక్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాలను ప్రజలంతా సంబరంగా జరుపుకోవాలని, వాడవాడలా జాతీయపతాకాలను ఆవిష్కరించాలని, పిల్లలు, పెద్దలంతా ఈ వేడుకలలో పాల్గొనాలని కోరారు. పౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, పవన్, నర్సయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వయం సహాయక (పొదుపు) సంఘాలకు ఆసరాగా నిలుస్తున్న గ్రామ సహాయకుల (వీవోఏ)కు ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలిచేందుకు సిద్ధమయ్యింది. గ్రామసంఘాలను బలోపేతం చేయడానికి శ్రమిస్తున్న వీరికి గౌరవ వేతనం అందజేసి ఆర్థికంగా భరోసా కల్పించనుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో నెలకు రూ. 5 వేల వేతనాన్ని తీసుకోనున్నారు. ప్రభుత్వం పేర్కొన్న ప్రకారం ఉభయ జిల్లాల్లో 1395 మంది వీవోఏలకు ప్రయోజనం చేకూరనుంది. ఇన్నాళ్లు పొదుపు సంఘాలు అందజేసే అరకొర వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్న వీవోఏలు ఆర్థిక స్వావలంబన సాధించే అవకాశం ఉంది.

సంఘానికి గౌరవం వేతనం



న్యూస్‌టుడే, బీర్కూర్

వీవోఏలకు వేతనం పెంపు

కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో 1584 గ్రామ సంఘాలున్నాయి. అందులో 1395 మంది వీవోఏలు విధులు నిర్వర్తిస్తున్నారు. గ్రామంలోని స్వయం సహాయక సంఘాలన్నీ కలిపి గ్రామం సంఘం (వీవో)గా ఏర్పాటైంది. తమ సంఘంలో చదువుకున్న వారిని ఒకరిని సహాయకులుగా నియమించుకుంటాయి.

- కామారెడ్డి జిల్లాలో 759 గ్రామసంఘాలకు 654 మంది వీవోఏలు పని చేస్తున్నారు. నిజామాబాద్‌లో జిల్లాలో 825 సంఘాలకు 741 మంది గ్రామ సంఘాల సహాయకులుగా ఉన్నారు.

ఉభయ జిల్లాల్లో 1395 మందికి లబ్ధి



తిమ్మాపూర్‌లో గ్రామ సంఘం సమావేశాన్ని నిర్వహిస్తున్న వీవోఏలు

ప్రభుత్వ నిర్ణయం

గ్రామ సంఘాలు మరింత బలోపేతం కావాలంటే తొలుత వీవోఏలకు వేతనాన్ని పెంచాల్సి ఉందని భావించిన ప్రభుత్వం నెలకు రూ. 3 వేల చొప్పున చెల్లించేందుకు ముందుకొచ్చింది. దీనికి ఆయా గ్రామ సంఘాలు మరో రూ.2 వేలను చేర్చి మొత్తం రూ.5 వేల చొప్పున అందజేయాలి. వీవోఏల బాధ్యతలు వారి ఎంపిక, ప్రస్తుతం విధుల్లో వారిని కొనసాగించేందుకు అనుసరించాల్సిన పద్ధతులు, కొత్తవారి ఎంపికకు, అర్హతలు, అవినీతికి పాల్పడిన సమయంలో తొలగింపు తదితరాలను కూడా ప్రభుత్వం పేర్కొంటోంది..

విధులివీ..

గ్రామ సంఘాల్లో ఖాతాలు, పుస్తకాలను నిర్వహించటం, రోజువారీ కార్యక్రమాల పర్యవేక్షణ పనులు వీవోఏలు చేపడుతుంటారు. ఆయా స్వయం సహాయక సంఘాలు వివిధ పనులు ద్వారా ఆర్జించిన లాభాల నుంచి నెలవారీ కొంత మొత్తాన్ని వీళ్లకు వేతనంగా చెల్లిస్తుంటాయి. ఇలా ఇచ్చేది మాత్రం నామమాత్రంగానే ఉంటుంది. ఖాతాల నిర్వహణ వంటి ప్రధాన విధులపై ప్రభావం పడుతోంది. గతంలో వీవోఏలకు గ్రామ సంఘాల ఆర్థిక లావాదేవీల ద్వారా వేతనాలు అందజేసేవారు. నెలకు సుమారు రూ.500 నుంచి 2వేల వరకు ఇచ్చేవారు.

సీఏల నుంచి వీవోఏలుగా

గత ప్రభుత్వాల హయాంలో ఐకేపీలో సీఏలుగా ఉన్న వీరిని తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీవోఏలుగా పేర్లు మార్చింది. ప్రస్తుతం వీరిని గ్రామ సంఘం సహాయకులుగా పిలుస్తున్నారు. సంఘాలను బలోపేతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న వీరికి ప్రభుత్వం వేతనాలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వగానే నెలకు రూ.5 వేల వేతనాలను చెల్లించనున్నారు.

పెరిగిన వేతనాలతో కుటుంబానికి ఆసరా

అంజయ్య- కిష్టాపూర్, వీవోఏ, బీర్కూర్ మండలం



గత పదేళ్లుగా వీవోఏగా పని చేస్తున్నాను. గత రెండేళ్ల నుంచి రూ. 2వేల వేతనం ఇచ్చేవారు. అంతకు ముందు రూ. 500 ఇచ్చేవారు. ఇచ్చిన ఆ వేతనాలతో కుటుంబాన్ని పోషించడం కష్టంగా ఉండేది. అరకొర వేతనాలతో ఆర్థిక అవసరాలను తీర్చలేక అప్పులు చేసేవాళ్లం. ప్రభుత్వం మా బాధ్యతను గుర్తించి వేతనాలు పెంచడం వల్ల కుటుంబానికి అండ లభించింది. పెంచిన వేతనాలతో నిస్వార్థంగా పని చేస్తాం. అడిగి ప్రతి సంఘానికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి క్రమం తప్పకుండా తిరిగి చెల్లించేలా వసూలు చేస్తాం.

బాధ్యతాయుతంగా పని చేస్తాం

శ్రవణ్- మిర్జాపూర్, వీవోఏ, నస్రుల్లాబాద్ మండలం



ప్రభుత్వం నెలకు రూ.5 వేల వేతనం పెంచడం ఆనందంగా ఉంది. ఇప్పటి నుంచి పెరిగిన వేతనాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా పని చేస్తాం. గతంలో అరకొరగా అందించే వేతనాలతో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాం. నేను పన్నెండళ్ల నుంచి వీవోఏగా పని చేస్తున్నాను.

ఉత్తర్వులు వచ్చిన వెంటనే అందజేస్తాం



చంద్రమోహన్‌రెడ్డి- డీఆర్‌డీఏ, పీడీ

ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే పెంచిన వేతనాలను వీవోఏలకు అందజేస్తాం. నెలకు పెంచిన రూ. 5వేల వేతనం ఏవిధంగా అందజేయాలనే నియమ నిబంధనలు రాలేదు. వచ్చాక వేతనాలను అందజేయనున్నాం.

సింగూర్ జలాల విడుదలకు సీఎం హామీ

మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



బీర్కూర్‌లో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి

బీర్కూర్, న్యూస్‌టుడే: సింగూరు జలాల విడుదలకు సీఎం కేసీఆర్ ఆదివారం హామీ ఇచ్చారని నిజాంసాగర్ ఆయకట్టు రైతులు ఆధైర్యపడొద్దని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. సోమవారం బీర్కూర్ మండల కేంద్రంలో ఉపాధిహామీ పథకం ద్వారా రూ. 13 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు..సాగర్ ఆయకట్టు కింద పంట సాగు చేసిన పంటలను ఒక గుంట ఎండిపోకుండా కాపాడే బాధ్యత తనదేనని అన్నారు. పంట నష్టపోకుండా అవసరం మేరకు సింగూరు జలాలను విడుదల చేయించి పంటలను ఎండిపోకుండా చూస్తానన్నారు. ఇందులో ఎలాంటి సందేహం వద్దని రైతులకు సూచించారు. సింగూర్ జలాల విడుదల విషయంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు నాకు బుద్ధి చెప్పనక్కర్లేదని పంటలను కాపాడుకునే తెలివి నా దగ్గర ఉందన్నారు. అది వారు తెలుసుకోవాలన్నారు. నియోజకవర్గంలో పంటలు ఎండిపోకుండా సింగూరు జలాలను విడతల వారీగా విడుదల చేస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మీనా, ఆర్డీవో రాజేశ్వర్, సర్పంచి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సంఘటితంతోనే సమస్యల పరిష్కారం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: సామాజిక, ప్రజాసంఘాల సంఘటితంతోనే సమస్యలు పరిష్కారమవుతాయని వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం జిల్లాకేంద్రంలో టీమాస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోటి ఆశలతో సాధించిన తెలంగాణలో అన్ని రంగాలు పూర్తిగా అన్యాయమవుతున్నాయన్నారు. దొరల పాలనలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించారన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాల కల్పన లేక నిరుద్యోగుల నిరీక్షణ తప్పడం లేదన్నారు. సామాజిక, ప్రజా సంఘాలు టీమాస్‌లో చేరి ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెరాస ప్రభుత్వం మెడలు వంచి సమస్యల పరిష్కారానికి సమష్టిగా పోరాడదామన్నారు. సమావేశంలో టీమాస్ కన్వీనర్ మోతీరాం, ఆయా పక్షాల ప్రతినిధులు సిద్దిరాములు, చంద్రశేఖర్, చందు, లింగం, రవీందర్, గణేష్, అరుణ్, సురేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్

దాడి చేసింది తెలంగాణ ద్రోహులే

టీవీయూవీ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్



మాట్లాడుతున్న తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నిజ్జన రమేష్

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: రాజకీయ ఐకాస ఛైర్మన్ కోదండరాం తలపెట్టిన అమరుల స్ఫూర్తియాత్రకు తెలంగాణ ద్రోహులే అడ్డుతగులుతున్నారని టీవీయూవీ రాష్ట్ర అధ్యక్షుడు నిజ్జన రమేశ్ ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ కోదండరాం యాత్రను అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. నాడు తెదేపా, కాంగ్రెస్‌లో ఉండి తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా పోరాడిన వారే నేడు తెరాసలో చేరి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. విద్యార్థి సంఘాల నాయకులపై దాడి హేయమైన చర్యగా పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తున్నారన్నారు. తెరాస ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో 31 జిల్లాల్లో అమరుల స్ఫూర్తియాత్రను చేపడతామన్నారు. కార్యక్రమంలో టీవీయూవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంబాల లక్ష్మణ్, కార్యదర్శి రజినీకాంత్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి భాను, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్‌నాయక్, ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి సందీప్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అరుణ్, ఆయా పక్షాల నాయకులు నరేష్, బాలునాయక్, జబ్బర్‌నాయక్, సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.



‘సంకల్పం నుంచి సిద్ధి వరకు’ నినాదం ఎవరిది?



జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా ‘నావిక్’ సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ‘సంకల్పం నుంచి సిద్ధి వరకు’ అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉప రాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ – క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు ‘సమృద్ధి’ అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత

- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100



4) Rs.8,600 5) None of these

54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్య్రం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!

బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్య్ర సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయిల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్య్ర సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్య్ర పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్య్ర సమరయోధుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.

హాయ్! బుజ్జీ!!

ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు
– *గాంధీజీ*

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!



వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- పీవీ రమణకుమార్, చిలకలూరి పేట


బాజీ రౌత్ కథ విన్నారా?



అతనెవరా? చిన్నవయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయక బ్రిటిష్ వాళ్లను ఎదిరించాడు. స్వాతంత్య్రం కోసం అతను చేసిన త్యాగానికిగానూ తన పేరుతో పురస్కారాలూ ఇస్తున్నారు. ఇంకా బోలెడు కబుర్లున్నాయ్...

బాలభారతం
ఆగస్టు సంచికలో
bb@ramojifoundation.org
Cell: 80085 51844

చిలిపి ప్రశ్న



నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం


ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?



బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.



జవాబులు: బొమ్మల్లో ఏముంది:1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11.Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn దాగిన సందేశం: INDEPENDENCE DAY చిలిపిప్రశ్న: కలిపి రాసినప్పుడు! ఏమిటిది: Get up and go

ప్రసవ సేవల జాప్యంపై ధర్నా

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: ఏరియా ఆస్పత్రిలో సకాలంలో ప్రసూతి వైద్య సేవ లందలేదని గర్భిణి బంధువులు సోమవారం ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్రీ వైద్య నిపుణులు పరిశీలించకుండా నిజామాబాద్ వెళ్లాలని, లేదంటే మరెక్కడికైనా తీసుకెళ్లాలని సూచించారని ఆరోపించారు. ప్రసవ సేవలందించని వైద్యులను విధుల నుంచి తొలగించాలని నినాదాలు చేశారు. గర్భిణి బంధువుల వివరాల మేరకు... సాలూర గ్రామానికి చెందిన స్వాతిని రెండో కాన్పు కోసం సోమవారం ఉదయం ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చారు. డ్యూటీలో ఉన్న వైద్యాధికారి పరీక్షించి పరిస్థితి క్లిష్టంగా ఉందని, ఇక్కడ వైద్య నిపుణులు లేరని జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లాలని తెలిపారు. విధుల్లో ఉన్న నిపుణులు పరిశీలించాలని కోరినా సమయానికి రాకపోవడంతో గర్భిణికి నొప్పులు అధికమయ్యాయి. అయినా స్పందించకపోవడంతో ప్రైవేటుకు వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు జరగాలని చెబుతున్నా ఇక్కడ సరైన స్పందన కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు వైద్యులతో వాగ్వాదానికి దిగినా పట్టించుకోకపోవడంతో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి ధర్నా నిర్వహించినట్లు బంధువులు పాండు, రమేష్ పేర్కొన్నారు. ఆ ప్రసవానికి సిజేరియన్ చేయాల్సిన అవసరముందని గుర్తించి మత్తు మందు వైద్యులు లేక కేసును జిల్లా ఆస్పత్రికి తరలించడానికి నిర్ణయించారని, స్త్రీ వైద్య నిపుణులు వచ్చేలోగా గర్భిణిని తరలించినట్లు వైద్యాధికారి తెలిపారు.


ధర్నా చేస్తున్న గర్భిణి బంధువులు

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్

సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాస్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజెన్ డెసెర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మి, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వ్యేర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్వ్యేర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ రాధారాస్ బిహారీజీ మందిరం, జుహూ, ముంబాయి, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రాధాగోవిందజీ మందిరం, జైపూర్, రాజస్థాన్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV: **ఉదయం:** 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

మా: **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO: **ఉదయం:** 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్‌టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, మధ్యాహ్నం: 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, సాయంత్రం: 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, రాత్రి: 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూల్డ్.

పొద్దుతిరుగుడులో తెగుళ్ల యాజమాన్యం

పొద్దుతిరుగుడు పంటను ఆశించే తెగుళ్లు, యాజమాన్య పద్ధతులను నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు తోట శ్రీనివాసరావు వివరించారు.

నెక్రోసిస్ తెగులు: ఈ తెగులు పంటను అన్ని కాలాల్లో ఏ దశలోనైన ఆశిస్తుంది. ఇది వైరస్ వల్ల వచ్చే తెగులు, తామరపురుగుల ద్వారా వ్యాప్తి చెందుతుంది. తెగులు సోకినప్పుడు ఆకుల మధ్య ఈనె దగ్గరగా ఉండే భాగం నల్లగా మారి, మాడిపోయి ఆకులు వంకరలు తిరిగి ఎండిపోతాయి. తెగులు ఆకు కాడకు, కాండానికి, పువ్వుకు వ్యాపించటం వలన ఆయా భాగాలు నల్లగా మాడి ఎండిపోతాయి. మొక్క సరిగా ఎదగక గిడసబారిపోతుంది. పుష్పం సరిగా విచ్చుకోక మెలితిరుగుతుంది. పుష్పభాగం దెబ్బతిని విత్తన వృద్ధి జరుగదు. దిగుబడి తగ్గుతుంది.

యాజమాన్యం: వేసవి దుక్కులు చేయాలి. పంట చుట్టు నాలుగు సాళ్లు జొన్న, సజ్జ, మొక్కజొన్న పంటలు వేయాలి. కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడోక్లోప్రిడ్‌తో విత్తనశుద్ధి చేసి, తొలిదశలో తామరపురుగు ఆశించకుండా నివారించవచ్చు. పొలంగట్ల మీద వయ్యారి భామ కలుపు మొక్కలను, పొలంలో తెగులు సోకిన పంట మొక్కలను పూత రాక ముందే పీకివేసి కాల్చివేయాలి. లీటరు నీటికి మెటాసిస్టాక్స్ 2 మి.లీ. లేదా 15 లీటర్ల నీటికి ఇమిడాక్లోప్రిడ్ 6 మి.లీ. కలిపి 15 రోజులకోసారి 3 లేదా 4 సార్లు పిచికారి చేయాలి.



ఆకుమచ్చ తెగులు: పొద్దుతిరుగుడు సాగు చేసిన 50-60 రోజుల వరకు ఈ తెగులు ఆశిస్తుంది. ముదురు గోదుమ, నల్లటి, గుండ్రని లేదా అండాకారపు మచ్చలు మొదట ఆకులపై ఏర్పడి తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ మచ్చలు ఒకదానితో ఒకటి కలిసిపోయి ఆకు అంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. ఈ తెగులు లక్షణాలు ఆకుల పైనే కాకుండ పత్రవృత్తం, కాండం, పువ్వు వెనుక ఉండే ఆకుపచ్చని భాగాలపై ముదురుగోదుమ లేదా నలుపురంగు మచ్చల వలె కన్పిస్తాయి. తెగులు సోకిన పుష్పాలు కుళ్లిపోయే అవకాశం ఉంది. అందువల్ల గింజ నాణ్యత తగ్గి మొలకశాతం తగ్గుతుంది.

యాజమాన్యం: కిలో విత్తనానికి 2 గ్రా. ఇప్రోడైన్+కార్బండిజమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. పంటపై తొలిదశలో వ్యాధిని గుర్తించిన వెంటనే లీటరు నీటికి 2 గ్రా. ఇప్రోడియన్+కార్బండిజమ్ లేదా 1 మి.లీ. ప్రొపికొనజోల్ కలిపి 15 వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి.

బూడిద తెగులు: ఆకుల పైన అడుగుభాగాన బూడిద లాంటి పొడితో కప్పబడిన చిన్న మచ్చలు ఏర్పడి క్రమేపి ఆకు అంతా బూడిద లాంటి పొడితో కప్పబడి ఉంటుంది. తెగులు తీవ్రత ఎక్కువైతే ఆకులు పసుపు రంగు లోకి మారి రాలిపోతాయి.

యాజమాన్యం: లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి లేదా 1 మి.లీ. డైనోక్యాప్ కలిపి పిచికారి చేయాలి.

తుప్పు తెగులు: చలికాలంలో ఈ తెగులు తీవ్రత అధికంగా ఉంటుంది. ఈ తెగులు మొదట కింది ఆకులపై చిన్న ఇటుక వర్ణపు పొక్కులుగా ఏర్పడి క్రమేపి పైఆకులకు, పుష్పం లోని పచ్చని భాగాలకు వ్యాపిస్తుంది. తెగులు తీవ్రత ఎక్కువైనప్పుడు వ్యాధి సోకిన భాగాలు తుప్పు వర్ణం లోకి మారి ఎండిపోతాయి.

యాజమాన్యం: థైరామ్ లేదా కాప్టాన్ 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. మ్యాంకోజెబ్ 3 గ్రా. లేదా 2 గ్రా. జైనెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తలకుళ్లు లేదా పువ్వుకుళ్లు: ఈ తెగులు ఎక్కువగా పూతదశలో వర్షాలు పడినప్పుడు ఆశిస్తుంది. తెగులు సోకిన పువ్వు కింది భాగం నీటిలో తడిసినట్లుండి తరువాత గోదుమరంగుకు మారుతుంది. ఈ భాగంపై దూదిపింజ లాంటి శిలీంధ్రం పెరుగుతుంది. ఇది పువ్వు అంతా వ్యాపించి పువ్వు కుళ్లిపోయి గింజలు నల్లటి పొడి ముద్దగా మారతాయి.

యాజమాన్యం: లీటరు నీటికి మెటలాక్సిల్ 1 గ్రా.+ నీటిలో కరిగే గంధకం 3 గ్రా. కలిపి 10 రోజుల వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.

బూజుతెగులు: ఈ తెగులు సోకిన ఆకులు ఈనెల మధ్య పత్రహరితం కోల్పోయి లేత పసుపురంగు లోకి మారుతుంది. ఈనెలు ఉబ్బి ఆకులు కిందకు ముడుచుకొని ఉంటాయి. పుష్పాలు వంధత్వంగా మారి నిటారుగా ఉంటాయి. మొక్కల పెరుగుదల ఆగిపోయి గిడసబారుతాయి.

యాజమాన్యం: మెటలాక్సిల్ 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. పంటపై మెటలాక్సిల్ (8 శాతం) 2 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

–న్యూస్‌టుడే, దుగ్గొండి.

జయ కృష్ణా ముకుందా మురారీ

- న్యూస్‌టుడే, నిజామాబాద్ సాంస్కృతికం



ఆకట్టుకున్న చిన్నికృష్ణుడు

బుడిబుడి అడుగులతో చిన్నారి కృష్ణులు సందడి చేశారు. బృందా వనంలో గోకులాన్ని ఆవిష్కరించారు. ఊయలసేవలు, నామ కరణాలను భక్తితో నిర్వహించారు. వెన్నదొంగ బాలకృష్ణున్ని తలపిస్తూ ఉట్టికొట్టే వేడుకలను రాత్రివరకు ఉత్సాహంగా జరుపుకున్నారు. కృష్ణమందిరాల్లో పంచామృతాభిషేకాలు, తులసీదళార్చనలు, గోపూజలతో భక్తితో కొలిచారు.సామూహిక పారాయణాలతో పూజించారు. సంస్కారభారతి ఇందూరు శాఖ వారి బాలగోకులం చిన్నారుల వేషధారణల పోటీలు అలరించాయి. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో సోమవారం కృష్ణ జన్మాష్టమి వేడుకలు అంబరాన్ని తాకాయి. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

మాక్లూర్‌లో...





నిజామాబాద్ నగరంలో..



ముప్కాల్ మండల కేంద్రంలో ఉట్టి కొడుతున్న చిన్నారి



బాన్సువాడలో ఉట్టి కొడుతున్న కృష్ణుడు



మెండోరాలో..



నిజామాబాద్‌లోని ఓ పాఠశాలలో..



బోధన్‌లో...



నిజామాబాద్ వినాయక్‌నగర్‌లో..

